


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 02-09-2026 | సంపుటి - 31 | సంచిక - 100 | రూ : 4 | పేజీలు: 8


# హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

## కమిషనర్‌గా తప్పించాలన్న సింగిల్ జడ్జి ఉత్తర్వుల నిలిపివేత

హైదరాబాద్: మల్కాజిగిరి మండలం లోతుకుంట గ్రామంలోని సర్వే నం.1, 2లలోని భూములకు సంబంధించిన వివాదంలో హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. కోర్టు ధిక్కరణ కేసులో హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను రిలీవ్ చేసి(తప్పించాలని), ఆయన స్థానంలో అర్హులైన వ్యక్తిని నియమించాలంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తిచేస్తూ జులై 27న సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును హైకోర్టు నిలిపివేసింది. వివాదాస్పద 40 ఎకరాల భూమిపై యథాతథస్థితి కొనసాగించాలని ఆదేశించింది. ప్రభుత్వభూమిని రక్షించడం హైడ్రా బాధ్యత అయినా



వివాదాస్పదమై హక్కులు తేలకుండానే ఫెన్సింగ్ వేయడం సరికాదంది. చర్యలు తీసుకునేముందు పూర్తివివరాలను, కోర్టు ఉత్తర్వులను పరిశీలించాల్సిన అవసరముందని పేర్కొంది. ఇప్పటికే న్యాయస్థానం ఉత్తర్వులతో వివాదంలోఉన్న భూముల్లోకి వెళ్లేముందు హైడ్రా కమిషనర్ మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. లోతుకుంటలోని 40 ఎకరాల భూమిలో జులై 17న హైడ్రా కూల్చివేతలు చేపట్టడాన్ని సవాల్‌చేస్తూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలుచేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారించిన సింగిల్ జడ్జి.. కమిషనర్ పోస్టు నుంచి రంగనాథ్‌ను తప్పించాలని, మరో

తరువాయి 2లో



## చట్ట సవరణ చేస్తేనే
# ఈవీఎంల టోటలైజర్

- దీనిపై రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి
- తర్వాత పార్లమెంటులో బిల్లు ఆమోదించాలి
- నిరాధార ఆరోపణలకు వీల్లేని వ్యవస్థ తీసుకురావాలి
- సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో ఈసీ

2లో



# మార్పులా.. ప్రక్షాళనా!

- మంత్రివర్గ కూర్పుపై ఉత్కంఠ
- ఢిల్లీకి చేరుకుంటున్న కాంగ్రెస్ ముఖ్య నేతలు

హైదరాబాద్: రాష్ట్ర మంత్రి వర్గంలో జరగనున్న మార్పులపై కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. ముఖ్య నేతలంతా ఢిల్లీ చేరుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతోపాటు మంత్రివర్గం నుంచి తప్పించే అవకాశముందనే ప్రచారం జరుగుతున్న కొండా సురేఖ కూడా అక్కడే ఉన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం ఢిల్లీ వెళ్లనున్నారు. కేంద్ర మంత్రులను కలవడానికని, జలశక్తి మంత్రిత్వశాఖ నిర్వహించే సమావేశానికని, వై.ఎస్.రాజశేఖరరెడ్డి అవార్డు ప్రదానోత్సవానికని ఇలా ఒక్కొక్క

తరువాయి 2లో

## కోటికి చేరువైన
# 'ఇంటింటికీ తెలుగుదేశం-2026'

- 37వ రోజుకు చేరిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం
- ఇప్పటివరకు 97 లక్షలకు పైగా ఇళ్లను సందర్శించిన టీడీపీ శ్రేణులు
- రెండేళ్ల పాలనపై ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరణ
- కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన




- మంగళవారం ఒక్కరోజే లక్షన్నరకు పైగా ఇళ్ల సందర్శన

2లో



2లో

## హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు..
# ఇక ఇక్కడే గ్లోబల్ విద్య!

- హైదరాబాద్‌లో లండన్, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీల క్యాంపస్‌లు
- భారత్‌లో తొలిసారిగా హైదరాబాద్‌లోనే వాటి ఏర్పాటు
- గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వ చర్యలు
- హార్వర్డ్ వర్సిటీ సైతం కోర్సులు అందించేందుకు ఆసక్తి

## పాక్ ప్రధాని ముందే
# ఉగ్రవాదంపై మోదీ కీలక వ్యాఖ్యలు!

- ఎస్‌సీఓ వేదికగా ఉగ్రవాదంపై మోదీ ప్రసంగం
- ఉగ్రవాదానికి డబుల్ స్టాండర్డ్స్ ఉండకూడదని స్పష్టీకరణ
- టెర్రరిజాన్ని విధానంగా వాడే దేశాలకు గట్టి సందేశం ఇవ్వాలని పిలుపు



- ఉగ్రవాదం ఎవరికీ వ్యూహాత్మక ఆయుధం కారాదని స్పష్టీకరణ
- పాక్ ప్రధాని షరీఫ్ సమక్షంలోనే మోదీ ఘాటు వ్యాఖ్యలు

2లో

# బంగారం కొనొద్దు.. స్వదేశీ వస్తువులే వాడండి
## దేశ ప్రజలకు మోదీ పిలుపు



- భారత్ జీడీపీలో 7.8 శాతం వృద్ధి
- స్వదేశీ వస్తువులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న మోదీ
- విదేశీ ప్రయాణాలు తగ్గించాలని సూచన
- విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ వద్దని పిలుపు
- అవసరం లేకపోతే బంగారం కొనొద్దని సూచన

2లో

## వెలిగొండ ప్రాజెక్టు కోసం
# గళమెత్తిన గజల్ శ్రీనివాస్

3లో

## నేపాల్ విపత్తును ముందే పసిగట్టిన 'నైసర్' శాటిలైట్..
# విమర్శల్లో పసలేదు!

- నేపాల్ విపత్తుపై ముందే కీలక డేటా అందించిన 'నైసర్' శాటిలైట్
- విమర్శల నేపథ్యంలో వెలుగులోకి వచ్చిన వాస్తవాలు
- కొండచరియల్లో మార్పులను వారాల ముందే గుర్తించిన రాడార్
- చైనా పరిశోధకుడి విశ్లేషణలో కీలక విషయాల వెల్లడి
- ఇస్రో-నాసా సంయుక్తంగా అభివృద్ధి చేసిన శక్తిమంతమైన ఉపగ్రహం నైసర్



నేపాల్‌లో ఇటీవల సంభవించిన ఘోర విపత్తు నేపథ్యంలో, ఇస్రో నాసా సంయుక్తంగా రూపొందించిన 'నైసర్' ఉపగ్రహం పనితీరుపై వచ్చిన విమర్శలు నిరాధారమని తేలింది. విపత్తును ముందుగా హెచ్చరించడంలో ఈ శక్తిమంతమైన శాటిలైట్ విఫలమైందన్న ఆరోపణలను తాజా విశ్లేషణలు పటాపంచలు చేశాయి. విపత్తు సంభవించడానికి కొన్ని వారాల ముందే నైసర్ స్పష్టమైన హెచ్చరిక సంకేతాలను పంపిందని వెల్లడైంది. చైనాలోని చాంగాన్ యూనివర్సిటీకి చెందిన పరిశోధక విద్యార్థి జెన్‌షియాంగ్ లియు, నైసర్ చిత్రాలను విశ్లేషించి ఈ కీలక

తరువాయి 2లో

# నేపాల్ వరదలు..
## విదేశీయుల మృతదేహాల గుర్తింపుపై కీలక ప్రకటన

- మృతదేహాల అప్పగింతకు అధికారిక ప్రక్రియను విడుదల చేసిన నేపాల్ ప్రభుత్వం
- గుర్తుపట్టలేని మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు తప్పనిసరి అని వెల్లడి
- సహాయం కోసం హెల్ప్‌లైన్ నంబర్లను ప్రకటించిన భారత రాయబార కార్యాలయం
- బాధితుల బంధువులు డీఎన్ఏ నమూనాలు పంపాలని సూచన

2లో



# చట్ట సవరణ చేస్తేనే ఈవీఎంల టోటలైజర్

దిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గాలవారీ ఓట్లన్నింటినీ కలిపి లెక్కించేందుకు వీలుగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు (ఈవీఎంలకు) టోటలైజర్లను అమర్చడానికి ప్రస్తుత చట్టాలు, కోర్టు తీర్పులు అనుమతించడంలేదని కేంద్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. ఎలాంటి అవతవకలు లేకుండా ఓట్ల లెక్కింపు సురక్షితంగా జరిగిందనే నమ్మకాన్ని ఓటర్లకు కల్పించడానికి ఈ వ్యవస్థను ప్రవేశపెట్టేలా ఆదేశించాలని కోరుతూ యోగేష్ గుప్తా అనే వ్యక్తి 2014లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేశారు. 12.01.2018న అప్పటి ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం దానిపై ఉత్తర్వులు జారీచేసింది. టోటలైజర్ ప్రవేశపెట్టడంలో సాధకబాధకాలను వివరిస్తూ సోమవారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ముందు ఈసీ అఫిడవిట్ దాఖలుచేసింది.

*** పార్టీలు, మంత్రుల బృందం వ్యతిరేకించాయి**

''ఒక నియోజకవర్గానికి చెందిన అన్ని పోలింగ్ స్టేషన్లలో ఉపయోగించిన ఈవీఎంల కంట్రోల్ యూనిట్లను ఒకేసారి కేబుల్ ద్వారా అనుసంధానించి, వాటన్నింటిలో ఉన్న ఓట్లను ఒకేసారి లెక్కించి ఫలితాలు వెల్లడించేలా టోటలైజర్‌ను ఏర్పాటు చేయాలన్నది పిటిషనర్ ప్రతిపాదన. అది ప్రవేశపెట్టాలంటే 'ఎన్నికల నిర్వహణ నిబంధనలు 1961'ని సవరించాలి. దీనిపై ఈసీ, న్యాయశాఖ, పార్లమెంటరీ కమిటీ మధ్య 2008 నుంచి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. సుప్రీంకోర్టులో ఇదే అంశంపై రిట్ పిటిషన్ దాఖలైంది. టోటలైజర్ ప్రతిపాదనను 2016లో 21 పార్టీలు వ్యతిరేకించాయి. కేంద్ర మంత్రుల బృందం కూడా వ్యతిరేకించింది. బూత్‌లవారీగా ఓటింగ్ సరళి బహిర్గతమైతేనే పార్టీ పనితీరును మెరుగుపరుచుకోవడానికి వీలవుతుందని అది అభిప్రాయపడింది. 2018లో ఈ పిటిషన్ విచారణకు వచ్చినప్పుడు సుప్రీంకోర్టు జారీచేసిన ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని ఒక వర్కింగ్ గ్రూప్ ఏర్పాటుచేసి ఈ వ్యవస్థ ప్రవేశపెట్టడానికి ఉన్న సాధ్యాసాధ్యాలపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేశాం. దీన్ని ప్రవేశపెట్టాలంటే తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలను సవరించాలి.

*** చంద్రబాబు కేసులో ఇచ్చిన ఉత్తర్వులకూ విరుద్ధం**

అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో ఓట్లను లెక్కించి వాటిని పోలింగ్ ముగించే సమయంలో జతచేసిన ఫాం 17సీతో సరిపోలుస్తున్నాం. ఏదో ఒక పోలింగ్ స్టేషన్‌లోని వీవీప్యాట్‌లను లెక్కించాలని కోరే హక్కు ప్రస్తుతం అభ్యర్థులకు ఉంది. మొత్తంగాకానీ, లేదంటే అంతవరకు కానీ రీ కౌంటింగ్ కోరే హక్కు అభ్యర్థికి ఉంటుంది. అన్ని ఓట్లనూ ఒకేసారి లెక్కించే విధానం అమల్లోకి తెస్తే ఓట్ల లెక్కింపులో పారదర్శకత లోపిస్తుంది. పోలైన ఓట్లు, వెల్లడైన ఫలితాలను బేరీజు వేసుకోవడానికి 17సీ ద్వారా ఉన్న అవకాశం దెబ్బతింటుంది. ఇది ఎన్నికల వివాదాల పరిష్కారాన్నీ తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. న్యాయపరమైన పరిష్కారాలకు అవకాశాలు కుంచించుకుపోతాయి. ఈ విధానం 2019లో ఎన్.చంద్రబాబునాయుడు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు జారీచేసిన ఉత్తర్వులకూ విరుద్ధం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యాదృచ్ఛికం (ర్యాండం)గా ఎంపికచేసిన అయిదు వీవీప్యాట్‌ల స్లిప్పులను తప్పనిసరిగా లెక్కించాలని కోర్టు ఆ కేసులో చెప్పింది. ఆ తర్వాత ఏడీఆర్ వర్సెస్ ఈసీఐ కేసులో సుప్రీంకోర్టు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 5% వీవీప్యాట్ స్లిప్పులను ఈవీఎంలలో పడిన ఓట్లతో సరిపోల్చి చూడాలని నిర్దేశించింది. ఈ పని చేయాలంటే ఓట్ల లెక్కింపును బూత్‌లవారీగా చేపట్టాల్సిందే. టోటలైజర్ తెస్తే ఇది సాధ్యంకాదు. పైన ఉదహరించిన రెండు తీర్పులు టోటలైజర్ విధానం ప్రవేశపెట్టడానికి అడ్డంకిగా ఉన్నాయి.

*** మరిన్ని ఆరోపణలకు తావిచ్చినట్లు అవుతుంది**

ఈవీఎంలపై తరచూ ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వాటి పనితీరును సుప్రీంకోర్టు క్షుణ్నంగా పరిశీలించి అందులో మోసం చేయడానికి అవకాశం లేదని చెప్పిన తర్వాత కూడా ప్రశ్నలు ఆగడంలేదు. ఇలాంటి వాతావరణంలో చట్టపరంగా అనుమతిలేని టోటలైజర్‌లాంటి వ్యవస్థను ప్రవేశపెడితే కొత్త ఆరోపణలు, వివాదాలకు తావిచ్చినట్లవుతుంది. ఇప్పటికే సున్నితంగా తయారైన ఎన్నికల ప్రక్రియపై ప్రజా విశ్వాసాన్ని మరింత సంక్లిష్టంగా మార్చే ప్రమాదం ఉంటుంది. ప్రజాస్వామ్య మనుగడకు ప్రజావిశ్వాసం అత్యవసరం. అనుమానాలను నివృత్తిచేసి ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని పెంచడానికి కఠినమైన, పారదర్శకమైన ప్రోటోకాల్స్‌ను ఈసీ అమలుచేస్తోంది. టోటలైజర్ యంత్రం ప్రవేశపెడితే ఓట్ల లెక్కింపు సెంటర్ల వద్ద ఉద్రిక్తతలు పెరుగుతాయి. టోటలైజర్ ప్రవేశపెట్టాలంటే పార్టీల మధ్య ఏకాభిప్రాయం అవసరం. దాని ఆధారంగా చట్ట సవరణలు చేస్తూ పార్లమెంటులో బిల్లుపెట్టి ఆమోదించాలి. ఎన్నికల ప్రక్రియపై నమ్మకాన్ని దెబ్బతీసే నిరాధార ఆరోపణలు చేయడానికి వీల్లేకుండా చూడాలి'' అని అఫిడవిట్‌లో ఈసీ పేర్కొంది.

## కోటికి చేరువైన 'ఇంటింటికీ తెలుగుదేశం–2026'

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం - 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. మంగళవారం నాటికి ఈ కార్యక్రమం 37వ రోజుకు చేరుకుంది. ఇప్పటివరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 97.32 లక్షల ఇళ్లను సందర్శించి, కోటి ఇళ్ల సందర్శన లక్ష్యానికి చేరువయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ఈ రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం, ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలను నేరుగా తెలుసుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 1,52,172 ఇళ్లను టీడీపీ శ్రేణులు సందర్శించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి గడప తట్టి, కుటుంబ సభ్యులతో నేరుగా సంభాషిస్తున్నారు. రైతులు, మహిళలు, యువత, పేదలు, మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను తెలియజేస్తున్నారు. అదే సమయంలో, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వారి అభిప్రాయాలను నమోదు చేసుకుంటున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని, ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని టీడీపీ నాయకులు చెబుతున్నారు. ఈ స్పందనతో మరింత ఉత్సాహంగా కార్యక్రమాన్ని ముందుకు

## హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు

హైదరాబాద్ నగరం గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా ఎదిగే క్రమంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. బ్రిటన్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'యూనివర్సిటీ ఆఫ్ లండన్', అమెరికాలోని బోస్టన్‌కు చెందిన 'నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ' తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నాయి. ఈ రెండు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం బ్రిటన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. అయితే, రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో, అధికారుల బృందం అగ్రరాజ్యంలో పర్యటించింది. ఈ పర్యటనల్లో భాగంగా నిర్వహించిన ఉన్నత స్థాయి చర్చలు సఫలీకృతం కావడంతో, ఈ ప్రఖ్యాత విద్యాసంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అంగీకరించాయి. వీటితో పాటు, ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం సైతం తెలంగాణలో స్వల్పకాలిక 'ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు', విభిన్న కోర్సులను అందించేందుకు ఆసక్తికనబరిచినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థలతో జరిపిన చర్చలు కూడా ఫలవంతమయ్యాయి. ఈ పరిణామంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## పాక్ ప్రధాని ముందే ఉగ్రవాదంపై మోదీ కీలక వ్యాఖ్యలు!

ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని విధానంగా ఉపయోగించే దేశాలకు గట్టి సందేశం ఇవ్వాలని అన్నారు. ఉగ్రవాదం ఎవరికీ వ్యూహాత్మక ఆయుధం కారాదని తేల్చి చెప్పారు. కిర్గిజిస్థాన్‌లోని బిష్కెక్‌లో మంగళవారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) రౌండ్‌టేబుల్ చర్చలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సహా పలువురు దేశాధినేతలు హాజరయ్యారు. ఉగ్రవాదం విషయంలో ఎలాంటి ద్వంద్వ వైఖరికి అవకాశం ఉండకూడదని మోదీ అన్నారు.

## బంగారం కొనొద్దు.. స్వదేశీ వస్తువులే వాడండి

దేశ ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధి సాధించిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు కీలక పిలుపునిచ్చారు. స్వదేశీ వస్తువులు, సేవలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అవసరం లేని విదేశీ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ నిర్వహించొద్దని చెప్పారు. అవసరం లేకపోతే బంగారం కొనుగోలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. కిర్గిజిస్థాన్ నుంచి మంగళవారం ఉదయం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా విడుదల చేసిన వీడియోలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ జూన్ త్రైమాసికంలో దేశ జీడీపీ 7.8 శాతం పెరిగిందని సోమవారం విడుదలైన గణాంకాలు వెల్లడించాయి. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, సంక్షోభాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు ఉన్నా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు. ''విదేశీ దేశాలకు పర్యటనల కోసం వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ నిర్వహించొద్దు. 'వెడ్ ఇన్ ఇండియా' నినాదాన్ని పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారం కొనొద్దు'' అని మోదీ సూచించారు. స్వదేశీ వస్తువులు, సేవలను ఎక్కువగా ఉపయోగిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని చెప్పారు. భారత్ స్వావలంబన సాధిస్తే స్వాతంత్ర్యం వచ్చిన 100 ఏళ్ల నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సంక్షోభాల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఈ ఏడాది మేలోనూ మోదీ ప్రజలకు పలు సూచనలు చేశారు. అవసరమైన చోట 'వర్క్ ఫ్రమ్ హోమ్', ప్రజా రవాణా వినియోగం పెంచాలని కోరారు. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని సూచించారు.

## మార్పులా.. ప్రక్షాళనా!

హైదరాబాద్: రాష్ట్ర మంత్రివర్గంలో జరగనున్న మార్పులపై కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. ముఖ్య నేతలంతా దిల్లీ చేరుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతోపాటు మంత్రివర్గం నుంచి తప్పించే అవకాశముందనే ప్రచారం జరుగుతున్న కొండా సురేఖ కూడా అక్కడే ఉన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం దిల్లీ వెళ్లనున్నారు. కేంద్ర మంత్రులను కలవడానికని, జలశక్తి మంత్రిత్వశాఖ నిర్వహించే సమావేశానికని, వై.ఎస్.రాజశేఖరరెడ్డి అవార్డు ప్రదానోత్సవానికని ఇలా ఒక్కొక్కరు ఒక్కో కారణంతో వెళ్లినా, రాష్ట్రంలో పరిణామాల దృష్ట్యా వారందరి దిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారింది. విదేశీ పర్యటనకు వెళ్లిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కేసీ వేణుగోపాల్ మంగళవారం తెల్లవారుజామున దిల్లీ చేరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాయంత్రమే కేసీతో సమావేశమై ఇటీవల పరిణామాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. సురేఖ వ్యవహారంతోపాటు ఒకరిద్దరు మంత్రుల వ్యవహారశైలి గురించి, మంత్రివర్గంలోకి తీసుకోవాల్సిన వారి గురించి చర్చించినట్లు తెలిసింది. భట్టి, మహేశ్‌కుమార్‌గౌడ్‌లతో కూడా కేసీ చర్చించే అవకాశముంది. ఈ సమావేశం బుధవారం ఉండొచ్చని సమాచారం. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనల వంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు చర్యలు అవసరమనే అభిప్రాయంతో మహేశ్‌కుమార్‌గౌడ్ కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో సురేఖ, చిన్నారెడ్డిలపై చర్య అనివార్యమనే అభిప్రాయం పార్టీ వర్గాల నుంచి వ్యక్తమవుతోంది. క్రమశిక్షణ కమిటీ సిఫార్సు మేరకు వారిద్దరిపైన చర్యలకు మాత్రమే పరిమితమవుతారా... పూర్తిస్థాయిలో మార్పులు చేర్పులు ఉంటాయా అన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు సురేఖ దిల్లీ వెళ్లడంతో చర్యకు ముందు ఆమె వాదన కూడా అధిష్ఠానం వినవచ్చని పార్టీలో కొందరు చెప్తున్నారు. సురేఖను మంత్రివర్గం నుంచి తప్పిస్తే ఆమె స్థానాన్ని భర్తీ చేసి ఊరుకుంటారా... లేక ఖాళీగా ఉన్న మరో రెండు స్థానాలను కూడా భర్తీ చేయడం, శాఖల్లో మార్పు వంటి పూర్తిస్థాయి ప్రక్షాళన ఉంటుందా అన్న చర్చ జరుగుతోంది. ఈ నెల 7 నుంచి శాసనసభ సమావేశాలు జరగనున్నాయి. ఆ తర్వాతనే మంత్రివర్గ విస్తరణపై దృష్టి పెట్టొచ్చని తెలుస్తోంది. సురేఖ స్థానాన్ని భర్తీ చేయాల్సి వస్తే దీంతోపాటు ఖాళీ ఉన్న రెండు స్థానాలవరకే పరిమితమై ప్రస్తుత మంత్రుల శాఖల జోలికి వెళ్లకపోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సురేఖ స్థానంలో అదేవర్గానికి చెందినవారికి ఇవ్వాల్సి వస్తే విప్ ఆది శ్రీనివాస్ పేరును పరిగణనలోకి తీసుకొనే అవకాశం ఉంది. చిన్నారెడ్డిని తొలగిస్తే ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవిని బీసీ వర్గానికి కేటాయించవచ్చు. మహేశ్‌కుమార్‌గౌడ్ కూడా మంత్రివర్గంలో చోటుకు ఆసక్తిగా ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే పొన్నం మంత్రివర్గంలో ఉన్నందున మహేశ్‌కుమార్‌గౌడ్‌కు అవకాశం ఉంటుందా అనే చర్చ జరుగుతోంది. ముదిరాజ్, గౌడ్, మున్నూరుకాపుల నుంచి మంత్రివర్గంలో ఉండగా, యాదవుల నుంచి ఎవరూ లేరు. సురేఖ, చిన్నారెడ్డిలను తొలగిస్తే బీసీల్లోని రెండు వర్గాలకు ఈ స్థానాలు ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఖాళీగా ఉన్న రెండు స్థానాల్లో ఒకటి లంబాడా వర్గానికి కేటాయించాలని సీఎం కోరుతున్నట్లు తెలిసింది. ఆ వర్గం నుంచి రామచంద్రునాయక్, బాలూనాయక్ తదితర పేర్లు ప్రచారంలో ఉన్నాయి. మరో స్థానానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, రంగారెడ్డి జిల్లాకు చెందిన మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డిల పేర్లు ప్రచారంలో ఉన్నా, ఇందులో సుదర్శన్‌రెడ్డి వైపు సీఎం మొగ్గు చూపే అవకాశం ఉంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి అవకాశం ఉంటుందని చాలాకాలంగా ప్రచారం జరుగుతున్నా, సోదరులిద్దరికీ మంత్రివర్గంలో చోటు కల్పించడానికి కాంగ్రెస్ అధిష్ఠానం సానుకూలంగా లేదనే ప్రచారం ఉంది. వారి విషయంలో అధిష్ఠానం ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. స్పీకర్ ప్రసాద్‌కుమార్ కూడా మంత్రివర్గంలో స్థానాన్ని గట్టిగా కోరుతున్నట్లు ప్రచారంలో ఉంది. ఇది జరిగితే మంత్రి లక్ష్మణ్‌కుమార్‌ను స్పీకర్ చేయవచ్చని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

హైదరాబాద్: మల్కాజిగిరి మండలం లోతుకుంట గ్రామంలోని సర్వే నం.1, 2లలోని భూములకు సంబంధించిన వివాదంలో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. కోర్టు ధిక్కరణ కేసులో హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను రిలీవ్ చేసి (తప్పించాలని), ఆయన స్థానంలో అర్హులైన వ్యక్తిని నియమించాలంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తిచేస్తూ జులై 27న సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును హైకోర్టు నిలిపివేసింది. వివాదాస్పద 40 ఎకరాల భూమిపై యథాతథస్థితి కొనసాగించాలని ఆదేశించింది. ప్రభుత్వభూమిని రక్షించడం హైడ్రా బాధ్యత అయినా వివాదాస్పదమై హక్కులు తేలకుండానే ఫెన్సింగ్ వేయడం సరికాదంది. చర్యలు తీసుకునేముందు పూర్తివివరాలను, కోర్టు ఉత్తర్వులను పరిశీలించాల్సిన అవసరముందని పేర్కొంది. ఇప్పటికే న్యాయస్థానం ఉత్తర్వులతో వివాదంలోఉన్న భూముల్లోకి వెళ్లేముందు హైడ్రా కమిషనర్ మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. లోతుకుంటలోని 40 ఎకరాల భూమిలో జులై 17న హైడ్రా కూల్చివేతలు చేపట్టడాన్ని సవాల్‌చేస్తూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలుచేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారించిన సింగిల్ జడ్జి.. కమిషనర్ పోస్టు నుంచి రంగనాథ్‌ను తప్పించాలని, మరో అధికారిని నియమించాలంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తిచేస్తూ ఆదేశాలు జారీచేశారు. ఈ తీర్పును సవాల్‌చేస్తూ రంగనాథ్ దాఖలుచేసిన అప్పీలుపై జస్టిస్ పి.శ్యాంకోశీ, జస్టిస్ నందికొండ నర్సింగరావులతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. రంగనాథ్ తరఫున సీనియర్ న్యాయవాది, హిమాచల్‌ప్రదేశ్ మాజీ ప్రధాన న్యాయమూర్తి రాజీవ్ శక్దర్ వాదనలు వినిపిస్తూ ప్రభుత్వభూమి పరిరక్షణలో భాగంగా జులై 18న హైడ్రా ఫెన్సింగ్ వేసిందన్నారు. అధికారుల నుంచి వినతులు, అందుబాటులోని రికార్డులు, జియో కోఆర్డినేట్‌ల ద్వారా చర్యలు తీసుకున్నారనగా ధర్మాసనం జోక్యం చేసుకుంటూ.. 'కేవలం అధికారుల నుంచి విజ్ఞప్తి వచ్చిందని వెంటనే యంత్రాంగంతో వెళ్లి చర్యలు తీసుకోవచ్చా? ఆ భూమిపై ఏదైనా కోర్టు వివాదం ఉందా.. అని కనీస విచారణ చేయాల్సిన అవసరం లేదా' అని ప్రశ్నించింది. జాయింట్‌సర్వే నిర్వహించి హద్దులను తేల్చాక చర్యలు చేపట్టి ఉండాల్సిందని అభిప్రాయపడింది.

## నేపాల్ వరదలు.. విదేశీయుల మృతదేహాల గుర్తింపుపై కీలక ప్రకటన

నేపాల్‌లోని రసువా జిల్లాలో ఇటీవల సంభవించిన వరదల్లో మరణించిన విదేశీ పౌరుల మృతదేహాలను గుర్తించి, వారి బంధువులకు అప్పగించే ప్రక్రియకు సంబంధించిన వివరాలను నేపాల్ అధికారులు విడుదల చేశారని ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రక్రియను పూర్తి చేసిన తర్వాతే మృతదేహాలను అప్పగిస్తారని స్పష్టం చేసింది. నేపాల్ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం.. మొదట మృతదేహాలకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేస్తారు. ఫొటోలు తీసి, పోస్టుమార్టం నిర్వహించి మరణానికి గల కారణాలను ధ్రువీకరిస్తారు. అనంతరం పాస్‌పోర్ట్, వేలిముద్రలు, డీఎన్‌ఏ వంటి ఫోరెన్సిక్ నమూనాల ఆధారంగా మృతుల గుర్తింపును అధికారికంగా నిర్ధారిస్తారు. ఈ ప్రక్రియ మొత్తం సంబంధిత దేశాల రాయబార కార్యాలయాల సమన్వయంతో జరుగుతుందని, చివరగా హ్యాండోవర్ మెమోపై సంతకాలు తీసుకుని మృతదేహాలను అప్పగిస్తారని ఎంబసీ వివరించింది. నేపాల్ పోలీస్ వెబ్‌సైట్‌లో ఉంచిన మృతుల ఫొటోలు, వివరాల ఆధారంగా బంధువులు ఎవరైనా గుర్తిస్తే, తదుపరి ప్రక్రియల కోసం స్థానిక అధికారులతో సమన్వయం చేసేందుకు ఖాట్మండులోని రాయబార కార్యాలయ అధికారులు సహాయం అందిస్తారని ప్రకటనలో పేర్కొన్నారు. అయితే, ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో మృతదేహాలకు తాత్కాలికంగా ఖననం చేసినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. ఇలాంటి మృతదేహాలను గుర్తించాలంటే, మృతుల సమీప బంధువులతో డీఎన్‌ఏ సరిపోల్చడం తప్పనిసరి అని భారత రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ఇందుకోసం బంధువులు తమ డీఎన్‌ఏ ప్రొఫైళ్లను `dnacodis@nepalpolice.gov.np` లేదా `eoikathmandu floodsupport@gmail.com` అనే ఈమెయిల్ ఐడీలకు పంపవచ్చు. లేదంటే నేరుగా రక్త నమూనాలు కూడా ఇవ్వొచ్చని సూచించింది. సహాయం కోసం నేపాల్ పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్: +977 9841 6160 95, భారత రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లు: +977 985 131 6807, +977 970 910 7500, +977 981 032 6117 లలో సంప్రదించాలని సూచించారు. ఆగస్టు 26న చైనాలోని టిబెట్ ప్రాంతంలో పుట్టిన ఈ ఆకస్మిక వరద, భోటే కోశి నది ద్వారా నేపాల్‌లోకి ప్రవేశించి పెను విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో వందలాది మంది, అనేక మంది విదేశీయులు సహా ప్రాణాలు కోల్పోయారు.

# కలెక్టర్ రాహుల్ శర్మను కలిసిన నూతన డీఈఓ లలిత



భూపాలపల్లి, ప్రజాస్ఫూర్తి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా ఎల్.లలిత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యారంగ పరిస్థితులు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల ప్రగతి, పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించినట్లు తెలిసింది. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతో పాటు పాఠశాలల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా అభిప్రాయపడినట్లు సమాచారం.

# రైతులు వేసుకున్న పంటలను కాపాడండి

*** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని కొన్ని వేల ఎకరాలలో,లక్షలాది రూపాయలు ఖర్చులు పెట్టి రైతులు వరి పంటను సాగు చేసుకున్నారని, నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టులో నీటి లభ్యత ఆశాజనకంగా ఉన్నందున సాగర్ ఆయకట్టు పరిధిలోని మేజర్లన్నిటికీ నీటిని విడుదల చేసి రైతులు వేసిన పంటలను కాపాడాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గరిడేపల్లి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల సమితి సమావేశం సీనియర్ నాయకులు యడ్ల అంజిరెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు పరిధిలో వరి పంట తప్ప వేరే పంటలు పండే అవకాశం లేనందున రైతులు బోర్లు,బావులు,చెరువుల కింద వరి నాట్లు వేసుకున్నారని ఆ పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని అన్న ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు,సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిల్లా కనకయ్య,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకట్ రెడ్డి, పోకల అంజనేయులు, తిరుగమల్ల కిరణ్, వేషాల ఆంజనేయులు, ప్రతాని సైదులు, పంగ గోవిందు,కట్టా అశోక్,షేక్ నబి సాహెబ్,పీర్ సాహెబ్,దైద ప్రేమానందం,అంబటి వెంకటరెడ్డి,చవ్వా వెంకన్న,కుంభం వెంకన్న,సాగి వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# సమరభేరికి అనుమతివ్వండి ఎస్పీకి వినతి



భూపాలపల్లి, ప్రజా స్ఫూర్తి: కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'సమరభేరి' కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మంగళవారం జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. సెప్టెంబరు 2 నుంచి 8వ తేదీ వరకు భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల్లో సమరభేరి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడమే కార్యక్రమాల ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమాలను శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ అనుమతితో పాటు సహకారం అందించాలని ఎస్పీని కోరినట్లు గండ్ర తెలిపారు.

# జెగిని సక్కుబాయికి నివాళులర్పించిన గుత్త



ప్రజాస్ఫూర్తి ,నల్లగొండ: రాఖీ పౌర్ణమి రోజున పట్టణ ప్రముఖ టెక్స్టైల్స్ వ్యాపారి జగనీ టెక్స్టైల్స్ యజమాని, ప్రముఖ సామాజిక సేవకుడు జెగినివెంకన్న మాతృమూర్తి జగిని సక్కుబాయి మృతి చెందడంతో మంగళవారం జగిన వెంకన్న నివాసానిక వెళ్లి సక్కుబాయి చిత్రపటానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి ఘనంగా నివాళులర్పించి వెంకన్న కుటుంబాని పరామర్శించి సంతాపం తెలిపారు.1కుటుంబ సభ్యులు,వెంకన్న, శ్రీనివాస్, రామకృష్ణ,యుగంధర్,,డాక్టర్ ఆదిత్య , కొండూరు నారాయణ,ఇడుకుల్ల వెంకటేశం మరియు జగిని భీమయ్య,పుల్లెముల వెంకటనారాయణ్ గౌడ్, వెంకటరెడ్డి, రవీందరరెడ్డి, కార్పొరేటర్ లింగస్వామి, గట్టు వెంకన్న,మేడం భాస్కర్, కృష్ణ మూర్తి, ప్రభాకర్ తదితులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బిఆర్ఎస్ పార్టీ సమరభేరి

*** మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్**



గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి , హుజూర్నగర్ నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాల మేరకుకాంగ్రెస్ 1000 రోజల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ సమరభేరికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000రోజులు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఏం దక్కింది? ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారుగత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఎన్ని కొనసాగిస్తున్నారు? అనే అంశాలను ప్రజల ముందుంచి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సమరభేరికి సిద్ధం కావాలి 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి..1,000 రోజులవుతున్నా ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ 420 మోసాలపై బీఆర్ఎస్ సమరశంఖం పూరిస్తోందిఅబద్ధాలు, వంచనలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీసేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు నివేజికావర్గ లో ఉన్న అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరోజు కార్యాచరణ ప్రకారం ప్రతి ఒక్క కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని వారు అన్నారు పోరుబాట! ప్రజా గళమై కదం తొక్కుదాం.. కాంగ్రెస్ మోసపూరిత పాలనపై తిరగబడదాం మనీ వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణనాయక్ మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి సర్పంచులు మాశెట్టి శ్రీహరి బొలిశెట్టి సుధీర్ మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు భాస్కర్ కడియం నళిని వెంకటరెడ్డి బీసీ నాయకులు పోలేపల్లి ఆనంద్ బాబు అధికార ప్రతినిధి రాం సైదులు మండల మాజీ ప్రధాన కార్యదర్శి ఒక్క వంతుల ప్రార్ధ సారథిబుల్లెట్ వెంకటేశ్వర్లు గడ్డంఅనిల్ బెక్కం విజయ్ జయరాజు దేవరాజు గ్రామ శాఖ అధ్యక్షులువీరస్వామి దేవరాజు బాలకృష్ణ సైదులుబి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిలో సందడిగా కబడ్డీ పోటీలు

*** క్రీడలతో ఉద్యోగుల్లో ఆరోగ్యం.. ఉత్సాహం: జీఎం రాజేశ్వర్‌రెడ్డి**




భూపాలపల్లి, ప్రజా స్ఫూర్తి: సింగరేణి భూపాలపల్లి ఏరియాలో కబడ్డీ పోటీలు మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. 2026-27 సంవత్సరానికి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాఖాపరమైన క్రీడా పోటీల్లో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో కబడ్డీ పోటీలకు శ్రీకారం చుట్టారు. ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఉద్యోగుల్లో ఆరోగ్యం, ఉత్సాహం, మానసిక ఉల్లాసం పెంపొందించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. మహిళా ఉద్యోగులు సైతం క్రీడల్లో చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను చాటాలని సూచించారు. ఉద్యోగుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు చక్కటి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడల ద్వారా ఉద్యోగుల్లో ఐక్యత, స్నేహభావం, జట్టు స్ఫూర్తి మరింత బలపడతాయని అన్నారు.కార్యక్రమంలో ఏజీఎం (సివిల్) రవికుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ నాయకుడు హుస్సేన్, సీఎంఓఏఐ అధ్యక్షుడు నజీర్, క్రీడల గౌరవ కార్యదర్శి సాయికృష్ణ, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కోఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమష్టి కృషి

*** భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఉత్పత్తి పెంచాలి: ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి***



భూపాలపల్లి, ప్రజాస్ఫూర్తి: సంస్థ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా భూపాలపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, రవాణాను మరింత పెంచేందుకు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి సూచించారు. ఆగస్టు నెలలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 3.73 లక్షల టన్నులు కాగా, 1.60 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా సాధించినట్లు తెలిపారు. ఆగస్టులో రోజువారీ సగటు 5,157 టన్నులుగా నమోదైందన్నారు. ఓవర్ బర్డెన్ (ఓబీ) తొలగింపులో కేటీకే ఓసి 2లో 8.66 లక్షల క్యూబిక్ మీటర్లు, కేటీకే ఓసి3లో 13.02 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించినట్లు వెల్లడించారు. మొత్తం 21.68 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగింపుతో 106 శాతం సాధించినట్లు తెలిపారు. సెప్టెంబరులో ఏరియా బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యం 3.84 లక్షల టన్నులుగా, ఏఓపి ప్రకారం కేటీకే ఓసి2లో , కేటీకే ఓసి 3 గనుల్లో ఓబీ తొలగింపు లక్ష్యం 20.18 ఎల్బీసీఎం గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు ఎస్ డి ఎల్ యంత్రాల పనిగంటలను పెంచడంపై ప్రత్యేక దృష్టిసారించాలని జీఎం సూచించారు. గైర్హాజరు శాతాన్ని తగ్గించి, క్రమశిక్షణ, సమయపాలనతో పనిచేస్తే ఉత్పత్తిని గణనీయంగా పెంచవచ్చన్నారు. కార్మికులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

భద్రత విషయంలో రాజీ లేదని స్పష్టం చేసిన జీఎం.. ప్రతి ఉద్యోగి, కార్మికుడు వర్కింగ్ పర్మిషన్‌తో పాటు అన్ని భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి ద్వారానే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వర్షాకాలంలో ఉత్పత్తి, రవాణాకు అంతరాయం కలగకుండా ఓపెన్‌కాస్ట్ గనులు, బొగ్గు నిల్వ ప్రాంగణాలు, రవాణా రహదారులపై ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రహదారుల మరమ్మతులు చేపట్టి రవాణా సజావుగా సాగేలా చూడాలన్నారు. సమిష్టి కృషి, క్రమశిక్షణ, భద్రతా ప్రమాణాల పాటింపుతో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జీఎం పిలుపునిచ్చారు.

# సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత వెయ్యి రోజుల్లో అమలు చేసిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని అమలు చేసి, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కృషితో మహబూబాబాద్‌లో సుమారు రూ.1000 కోట్లతో రైల్వే పీరియాడిక్ ఓవర్‌హాల్ ప్రాజెక్టు రానుందని,వేలాది మందికి ప్రత్యక్ష,పరోక్ష ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నాయకులు, గత పదేళ్లలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అవినీతి, కుటుంబ పాలనకు ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. అనంతరం రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేశారని మహబూబాబాద్ కోర్టు సెంటర్లో అంబేద్కర్ విగ్రహం ముందు బైఠాయించి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు. పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమ, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్, టౌన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు తిపర్తి శ్రీధర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్‌నాయక్,గ్రామ సర్పంచ్ లు వివిధ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నెలరోజుల్లో 256 కేసులు.. రూ.13.70 లక్షల జరిమానా

భూపాలపల్లి: ప్రజా స్ఫూర్తి:రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా జిల్లా పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్-స్పెషల్ డ్రైవ్'లో 256 కేసులు నమోదయ్యాయి. ఆగస్టు 1 నుంచి 31 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించిన తనిఖీల్లో 187 మోటారు వాహనాలు, 69 గూడ్స్ క్యారియర్ వాహనాలను సీజ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.13,70,800 జరిమానా విధించారు.వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్ , సీటుబెల్ట్ వినియోగాన్ని అధికారులు పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నారు.ప్రతి వాహనదారుడు ఐఎస్ఐ ప్రమాణాల హెల్మెట్ ధరించాలని, సీటుబెల్ట్ పెట్టుకోవాలని, వేగ పరిమితులు పాటించాలని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. మద్యం సేవించి, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపొద్దని కోరారు. రోడ్డు భద్రత కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్‌కుమార్, డీటీవో శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమే : బిజేపీ



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: నగరంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం నల్ల బ్యాడ్జీలతో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఒబిసి మోర్చా అధ్యక్షులు జె.కె. శేఖర్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ సుబ్బారావు, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమేనని అన్నారు. రాజకీయ పార్టీల కార్యాలయాలపై దాడులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. అక్రమ అరెస్టులను వెంటనే నిలిపివేయాలన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలన్నారు. బీజేపీ కార్యకర్తల పోరాటం ఆగదన్నారు.

# విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

*** ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కి ఏబీవీపీ సభ్యులు వినతి**




జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లింపుల్లో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణితో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ ఏబీవీపీ సభ్యులు మంగళవారం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లింపుల్లో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణిపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు.

# పెండింగ్ భూ సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




ప్రజాస్ఫూర్తి,భైంసా:జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి, భూముల సర్వే-రీసర్వే, నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, సీఎంఆర్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా పెండింగ్ భూ సమస్యలపై తహసీల్దార్లను వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, ముఖ్యంగా 22ఏ కింద ఉన్న భూ వివాదాలను ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూముల సర్వే, రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. గ్రామసభలు నిర్వహించిన అనంతరమే రీసర్వే ప్రారంభించాలన్నారు. సర్వే వివరాలను ప్రతిరోజూ నమోదు చేస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేసి, రేషన్ డీలర్ల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సీఎంఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులో పకడ్బందీగా పూర్తి చేయాలని, రైస్ మిల్లులను అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్డీవో దేవీదాస్, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఘనంగా కె సి గుప్తా 107 వ జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: స్వాతంత్ర సమరయోధుడు, వాసవి క్లబ్ వ్యవస్థాపకులు, ఆర్యవైశ్య ముద్దుబిడ్డ కల్వకుంట్ల చంద్రసేన్ గుప్త 107 వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెలిదె శ్రీనివాసులు ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని కెసిగుప్తా చౌరస్తాలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్యాది పాల్గొని కేసి గుప్త విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసి గుప్త స్వతంత్ర పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని, అలాగే వాసవి క్లబ్ 9 మందితో స్థాపించారని, ఈరోజు లక్ష మందితో వాసవి క్లబ్ నడుస్తుందని వారు అన్నారు. వారు స్థాపించిన వాసవి క్లబ్ నేడు వందలాది మందిచిరు వ్యాపారులకు ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ , ఆర్యవైశ్య నాయకులు సింగరికొండ రవీందర్, కర్నాటి కిషన్ , తోట శ్యామ్ ప్రసాద్ , చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మయ్య,కల కోట లక్ష్మయ్య, మీలా వంశి, పోతుగంటి వెంకటేశ్వర్లు, బ్రాహ్మణపల్లి మురళీధర్ , ఈగ దయాకర్ గుప్తా, తప్పి గాంధి, రాచకొండ శ్రీనివాస్, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి రమేష్, మిట్టపల్లి రమేష్, సుమన్ వెంకన్న, పబ్బతి వేణుమాధవ్, సోమ వెంకటేశ్వర్లు, సోమ ప్రవీణ్, శ్రీరంగం రాము,చల్లా సత్యనారాయణ, మంచాల శ్రీనివాస్ గుప్తా, వంగవీటి రమేష్, నూనె యుగంధర్, నవిలిపుపురి నరేందర్, వుప్పలంచు కృష్ణ, చిత్తలూరి శ్రీధర్, ఇమ్మడి శ్రీనివాస్, ఓరుగంటి లావణ్య, ఓరుగంటి లక్ష్మి ,కక్కిరేణి అనిత తదితరులు పాల్గొన్నారు.

## శిరీష మృతికి కారణమైన నిందితుని కఠినంగా శిక్షించాలి




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ పట్టణంలోని కొమరం భీం విగ్రహం ఎదుట గిరిజన సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో దళిత, గిరిజన, ప్రజా విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు హైదరాబాద్ తుక్కుగూడలోని ప్రైవేటు హాస్పటల్ లో నర్సుగా పనిచేస్తున్న గిరిజన ఆదివాసి బిడ్డపై క్రూర మృగంగా సమీప మెకానిక్ షాపులో పనిచేస్తున్న బీహార్ కు చెందిన సైనా ఉల్లా ఖాన్ ఒంటరిగా ఉన్న శిరీష రూమ్ లోకి ప్రవేశించి ఆమెపై అత్యాచారం జరిపి బలవంతంగా కొట్టడం క్రూరంగా హత్య చేసి మానభంగం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జీవనోపాధి కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి పరిది లోని చెవిటి గూడెం నుంచి తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆమె మీద ఇలాంటి అత్యాచారం హత్యకు పాల్పడడం దురదృష్టకరమన్నారు.అతికిరాతకంగా అత్యాచారం కిరాతకంగా చంపిన నిందితుడిపై కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సామ పాపన్న,ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వట్టం భాగ్యమ్మ, పోలేపాక వెంకన్న, భూర్క జయమ్మ, వాసం జయసుధ, గట్టి యాకలక్ష్మి, చింత ధనలక్ష్మి, అజ్మీర రామ్, కూమారి, సుజాత, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సూర్య ప్రకాష్,సాయికుమార్, దేవేందర్, కే సత్యనారాయణ తదితరులు పాల్గొని, శిరీష చిత్రపటానికి నివాళులర్పించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## హామీల అమలులో రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని, వందరోజుల్లో అమలు చేస్తామని చెప్పి హామీలను వెయ్యి రోజులు అయినప్పటికీ అమలు చేయలేదని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నిద్రలో కూడ కెసిఆర్ పేరు కలవరిస్తున్నాడని, కెసిఆర్ పేరు పలకకుండా ఆయన ఉండడం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పిన ఆరు గ్యారంటిలు, 420 హామీలు అమలు చేయనందుకు నిరసనగా సెప్టెంబర్ రెండో తారీఖునుండి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ మూడవ తేదీన మిర్యాలగూడలో జరిగే రైతు మహాదర్న కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు అవుతారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ , పార్టీ నాయకులు ఉప్పల ఆనంద్, గుర్రం సత్యనారాయణరెడ్డి,ఆకుల లవకుశ, జీడి బిక్షం, నెమ్మాది బిక్షం పలువురు కౌన్సిలర్ లు నాయకులు పాల్గొన్నారు.

## పాము కాటుతో మృతి చెందిన సాహెబ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజా స్ఫూర్తి, భైంసా: నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని తొండల గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ పనులు చేస్తుండగా పాము కాటుకు గురై మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కుటుంబ సభ్యుల పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.ఈ పరామర్శ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ భోంస్లే నారాయణరావు పటేల్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బై రాజన్న, మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఉత్తమ్ బాలేరావు, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, మాజీ సర్పంచ్ గంగాధర్, తొండల మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మౌలాఖాన్, జహీర్ షేక్, బషీర్, జవల బి,ఆసం మాధవ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే తొండల గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అంబులెన్స్ లో మహిళ ప్రసవం పురుడు పోసిన సిబ్బంది

ప్రజాస్ఫూర్తి, జన్నారం: జన్నారం మండలం కవ్వాల్ గ్రామపంచాయతీ పరిధిలోని హాస్టల్ తండా కు చెందిన కొమురె అనసూయ పురిటి నొప్పులతో బాధపడుతూ 108 కి సమాచారం అందించగా దండేపల్లి అంబులెన్స్ కు సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది ఉటా కొట్టిన హాస్టల్ తండా గ్రామానికి చేరుకొని పురిటి నొప్పులతో బాధపడుతున్న అనసూయకు అంబులెన్స్ లో కాన్పు నిర్వహించగా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలకు ప్రథమ చికిత్స అందించి అనంతరం జన్నారం ప్రాథమిక ఆసుపత్రికి తరలించామని, తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి మహేందర్ గౌడ్, పైలట్ మహేందర్ తెలియజేశారు. అంబులెన్స్ లోనే పురుడు పోసిన సిబ్బందిని అభినందించారు.

## ఘనంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ: నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ లో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం డివిజన్ లో ఒంటి స్తంభం వద్ద శివాలయంలో మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా డివిజన్ లోని అర్హులైన, అవసరం ఉన్న పేదలకు మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. 28వ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తానని మేయర్ తెలిపారు.తన పుట్టినరోజు సందర్భంగా డివిజన్లోని పేదలకు కళ్లద్దాలు పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకటేశ్వర్లును అభినందించారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం నాయకులు, స్థానిక నాయకులు జెల్లా సత్తయ్య, దాసోజు వాసు, జి.లోహిత్, ఎండి నజర్ భాయ్, జి. పవన్, భాగ్యలక్ష్మి, మండల జ్యోతి ,ఉడత సత్యవతి, అశోక్, నాగరాజు ,సురేష్, గౌడ్, బషీర్, షఫీక్, చెన్నగోని వెంకన్న ,ప్రేమ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడపడుచు వివాహానికి అండగా పీసీఆర్ ఫౌండేషన్



ప్రజాస్ఫూర్తి,జన్నారం : జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన సరోజ రామన్న దంపతుల కుమార్తె మానస వివాహం నిశ్చయం కాగా వారు నిరుపేద కుటుంబానికి చెందిన వారిని తెలుసుకున్న పీసీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ. 5000 లు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు తమ వంతు సహాయాన్ని అందించడం కోసం పీ సీ ఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని అన్నారు. పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు, ఇతర అవసరాల్లో కూడా సాధ్యమైనంత మేరకు తమ వంతుగా సహాయం చేసి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. స్థానిక బట్టల వర్తక సంఘం ఆధ్వర్యంలో రూ 5000 లను ఆర్థికంగా అందజేశారు బట్టల సంఘం అధ్యక్షుడు గోలి సతీష్ చంద్రగుప్త పెళ్లి పిల్లలకు ఒక పట్టు చీర గిఫ్ట్ గా ఇచ్చారు ఈ కార్యక్రమంలో బట్టల వ్యాపార సంఘం అధ్యక్షులు గోలి సోది చంద్రగుప్త సభ్యులు జగదీష్ దంతుల తిరుపతి గోలి వెంకట పని రాజు శ్రీనివాస్ పీసీఆర్ ఫౌండేషన్ సభ్యుల నోముల రాజ్ కుమార్, కొత్త శ్రీనివాస్,కానగంటి దేవయ్య,చింతల సతీష్, ఇప్ప మహేష్, కుడుకల రాజేందర్,మాజీ వైస్ ఎంపిపి సుతారి వినయ్, కోడూరి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం: చుంచుపల్లి మండలంలో పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం టీజీఈ జెఎసి పిలుపుమేరకు సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని మండల పరిషత్ కార్యాలయం ఉద్యోగులు వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగికి పెన్షన్ అనేది హక్కు తప్ప భిక్ష కాదని , ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని,. 2004 నుంచి సీపీఎస్ అమలులో ఉండటంతో ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రతపై ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేసి సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఓపీఎస్ అమలు చేయడం ద్వారా ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం పెన్షన్ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకుని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ సుభాషిణి, జిల్లా పరిషత్ యూనిట్ మినిస్టీరియల్ స్టాఫ్ యూనియన్ కార్యదర్శి అంబికాదేవి, పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు .

## ఇందిరమ్మ ఇల్లుతో నిరుపేదల సొంతింటి కల సాకారం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: అర్హులైన నిరుపేదల సొంత ఇంటి కలను నిజం చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. చివ్వెంల మండలంలోని ఉండ్రుగొండ గ్రామంలో మూడవ వార్డు సభ్యులు మెడబోయిన విజయ నాగరాజు లకు ఇందిరమ్మ ఇల్లును వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా సూర్యాపేట నియోజకవర్గంలో మొదటి విడుతలో ప్రియతమ నేత దివంగత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి 3500 ఇండ్లు మంజూరు చేయించగా 70శాతం పూర్తి అయ్యాయని, రెండో విడతలో మరో 2000 ఇండ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆదరించి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉండ్రుగొండ గ్రామ సర్పంచ్ గుడిసె రామకృష్ణ, ఉపసర్పంచ్ పల్లెటి వీరమ్మ వెంకన్న, మేడబోయిన పుల్లయ్య, వార్డు సభ్యులు దాసరి లింగయ్య, పల్లెటి జనార్దన్, పల్లెటి వీరబ్రహ్మం మామిడి యల్లయ్య, చింతల మురళి, గుండు రామ్మూర్తి, మెడబోయిన రామయ్య , గుండు యాదగిరి ,పల్లెటి సతీష్, గుడిసె శివరామరాజు, గుండు నాగరాజు, దాసరి పవన్, మేడబోయిన తరుణ్, మేడబోయిన సందీప్, మేడబోయిన సాయి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్, రాపర్తి నాగరాజు, వెన్న ఉపేందర్, షేక్ రహీం, కోడి కిరణ్, నర్సింగ్ కిరణ్, పిల్లల నాగరాజు, షేక్ గౌస్ పాషా, నూకల మనోజ్, రావుల రమేష్, బూర సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహించాలి

* జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా




ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : దేశంలో మార్పు కోసం కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, ఆ పోరాటాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రేణులు ఎల్లప్పుడూ అగ్రభాగాన ఉంటాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా స్పష్టం చేశారు. దేశంలో మార్పు రావాలనే ప్రధాన నినాదంతో 'బద్లావ్ జరూరి హై' దేశ రాజధాని న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో మంగళవారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలల నుంచి 500 మందికి పైగా సిపిఐ శ్రేణులు, కార్మికులు, రైతులు, ప్రజలు భారీ ఎత్తున తరలివెళ్లారు. అజ్మీరీ గేట్ సెంటర్ నుంచి రాంలీల మైదానం వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ నాయకులు కార్యకర్తలు భారీ ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ఈ ర్యాలీలో నాయకులు కల్లూరు వెంకటేశ్వరరావు, మేయర్ మూడ్ గణేష్, సలిగంటి శ్రీనివాస్, మున్నా లక్ష్మీకుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, జమలయ్య, పూర్ణచంద్రరావు, మువ్వ వెంకటేశ్వరరావు, చంద్ర నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల భద్రతపై షీ టీం అవగాహన




భూపాలపల్లి, ప్రజా స్ఫూర్తి: విద్యార్థినులు అప్రమత్తంగా ఉండటంతో పాటు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని షీ టీం ఎస్సై స్వప్నకుమారి సూచించారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు గోరుకొత్తపల్లి మండలం జగ్గయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం షీ టీం-భరోసా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, వేధింపులు, మహిళలు-బాలికల భద్రత, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అపరిచితుల ఫోన్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలను పంచుకోవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112, సైబర్ మోసాలకు 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. వేధింపులు ఎదురైతే షీ టీం 8712658162కు సమాచారం ఇవ్వవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా కల్పించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థినులకు సూచించారు.

## ఒంటెద్దు నరసింహారెడ్డి పరామర్శ



గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి మండలం, వెలిదండ గ్రామం లో ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త గోదాటి సైదులు కుటుంబాన్ని పరామర్శించి,అలాగే అనారోగ్యంతో మృతి చెందిన సూర్యాపేట జిల్లా ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు కామేళ్ల నవీన్ గారి కుటుంబాన్ని పరామర్శించి,అలాగే అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెండం వీరస్వామి ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, ఇట్టి కార్యక్రమంలో హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాశెట్టి శ్రీహరి, నల్లపాటి భాస్కర్,కిత రామారావు, ఆనంద్ బాబు,వెంకటేశ్వర్లు, దేవరం బాలకృష్ణ,గడ్డం అనిల్ కుమార్,చిన్నగాని రామ్మోహన్, గుంటి వెంకటేశ్వర్లు,కొంపెల్లి సోమయ్య, కారింగుల రవి కామల్ల ఆందోని, మండవ నగేష్,కామెళ్ళ భిక్ష, వెలిదండ గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

*** ప్రభుత్వ విప్ డా" రామచంద్రు నాయక్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా, నర్సింహులపేట మండలంలో పద్మశాలి సమాజం సామాజిక,ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యంగా, సంఘటితంగా ముందుకు సాగినప్పుడే హక్కులు, అవకాశాలను సాధించుకోవచ్చని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా, నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల వెంకన్న, మండల అధ్యక్షుడు బత్తుల రమేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల యాకయ్య ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ డా" రామచంద్రు నాయక్‌కు పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న పద్మశాలి కుటుంబాల సంక్షేమానికి మరిన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని సమస్యలను సంఘటితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పద్మశాలి యువత విద్య, ఉపాధి రంగాల్లో రాణించాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

*** భావోద్వేగానికి గురైన జిల్లా అధ్యక్షుడు**

సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల వెంకన్న గతంలో వివిధ రాష్ట్రాల్లో సంఘం కోసం పనిచేసిన రోజులను గుర్తుచేసుకుంటూ మాట్లాడిన సమయంలో ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. సమాజం కోసం తాను చేసిన సేవలు, ఎదుర్కొన్న అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆయన భావోద్వేగానికి లోనవడం సమావేశంలో ప్రత్యేకంగా నిలిచింది.జిల్లా పద్మశాలి సంఘం జనరల్ బాడీ సమావేశంలో సంఘం నాయకులు, ప్రతినిధులు, పద్మశాలి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం భవిష్యత్ కార్యాచరణ, సామాజిక అభివృద్ధి, సభ్యుల సమస్యలు, చేనేత రంగానికి సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంఘం అధ్యక్షులు దొంతు పురుషోత్తం, జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు, కొండబత్తిని జగదీశ్వర్,ప్రముఖ సైకియాట్రిస్ట్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ పరికిపండ్ల అశోక్ కుమార్, కోప జిల్లా అధ్యక్షులు ప్రముఖ వైద్యులు కూరపాటి రమేష్, పట్టాభి లక్ష్మణ్, చలిమల్ల నారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు కాముని కుమారస్వామి, డోర్నకల్ మండలం అధ్యక్షులు నాద శ్రీనివాస్, మరిపెడ మండల అధ్యక్షులు దిగజార్ల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండబత్తుల వెంకన్న, కోప జిల్లా అధ్యక్షులు బుధరపు శ్రీనివాస్, పాత్రికేయుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండబత్తుల రవికుమార్,బాల్య శ్రీనివాస్,కూరపాటి శ్రీనివాస్,కస్తూరి వెంకన్న, కొండబత్తిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండచిట్యాల వెళ్లే రహదారిపై ప్యాచ్ వర్కులనుపూర్తి చేసిన అధికారులు




వలిగొండ, ప్రజాస్ఫూర్తి : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో వలిగొండ చిట్యాల వెళ్లే ప్రధాన వరహాదారిపై ఏర్పడిన గుంతలను మంగళవారం ఆర్ అండ్ బి అధికారులు ప్యాచ్ వర్క్ వేసి పూర్తి చేశారు నాగిరెడ్డిపల్లి టేకుల సోమవారం అక్కంపల్లి మాందాపురం గ్రామాల మధ్య మెయిన్ రోడ్ పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి ఇది గమనించిన స్థానిక ఎమ్మెల్యే అనీల్ కుమార్ రెడ్డి తక్షణమే ప్యాచ్ వర్క్ లు వేసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు దీంతో వెంటనే ఆర్ అండ్ బి అధికారులు రంగంలోకి దిగి దెబ్బతిన్నచోట మరమ్మతులను చేపట్టి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అందుబాటులోకి తీసుకువచ్చారు

# వేణుగోపాలుడి సన్నిధిలో కృష్ణాష్టమి సందడి



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: పట్టణ పరిధిలోని రామవరం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మూడు రోజులపాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 3న ఉదయం 8 గంటలకు స్వామివారికి నవకలశ అభిషేకం, విశేషాలంకరణ, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 5.30 గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం, పుష్పార్చన, నివేదన నిర్వహించనున్నట్లు తెలిపారు. 4న ఉదయం 6 గంటల నుంచి ఆరాధన, అర్చనలు, సాయంత్రం బాలకృష్ణుడికి పంచామృతాభిషేకం, అలంకరణ, ఉయ్యాల సేవ చేయనున్నట్లు వివరించారు. 5న ఉదయం 9 గంటలకు రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి కల్యాణోత్సవం, అనంతరం నారాయణ సేవ, అన్నదానం నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం 5.30 గంటలకు శిక్షోత్సవం, ఉట్టికొట్టడం, రథోత్సవం జరగనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# ఒంటెద్దు నరసింహారెడ్డి పరామర్శ

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామం లో ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త గోదాటి సైదులు కుటుంబాన్ని పరామర్శించి,అలాగే అనారోగ్యంతో మృతి చెందిన సూర్యాపేట జిల్లా ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు కామెళ్ల నవీన్ గారి కుటుంబాన్ని పరామర్శించి,అలాగే అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెండం వీరస్వామి గారిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, ఇట్టి కార్యక్రమంలో హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాశెట్టి శ్రీహరి, నల్లపాటి భాస్కర్,కిత రామారావు, ఆనంద్ బాబు,వెంకటేశ్వర్లు, దేవరం బాలకృష్ణ,గడ్డం అనిల్ కుమార్,చిన్నగాని రామ్మోహన్, గుంటి వెంకటేశ్వర్లు,కొంపెల్లి సోమయ్య, కారింగుల రవి కామల్ల ఆందోని, మండవ నగేష్,కామెళ్ళ భిక్ష, వేలిదండ గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీ ధృవపత్రాలను మంజూరు చేయాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్రంలో సర్ ప్రక్రియకు సంబంధించి పలువురు ముస్లిం మైనారిటీ ప్రజలకు నోటీసులు అందిన విషయం తహసిల్దార్ మహబూబాబాద్ దృష్టికి తీసుకువస్తున్నాము.ఈ నోటీసులకు సంబంధించి అవసరమైన పత్రాలను నిర్ణీత గడువులోగా సమర్పించాల్సి ఉండటంతో, అనేకమంది ముస్లిం మైనారిటీ ప్రజలు కుల,నివాస ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు.అయితే, సర్ కు సంబంధించిన పత్రాలు సమర్పించడానికి గడువు చాలా తక్కువగా ఉండటం వలన,సంబంధిత ధృవపత్రాలు సాధారణ ప్రక్రియలో జారీ అయ్యేలోపు గడువు ముగిసే అవకాశం ఉంది.దీనివల్ల అర్హత కలిగిన అనేకమంది మైనారిటీ ప్రజలకు ఇబ్బందులు కలిగే పరిస్థితి ఏర్పడుతుంది. సర్ నోటీసులు అందుకున్న ముస్లిం మైనారిటీ ప్రజలు కుల,నివాస ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు,వారి దరఖాస్తులను అత్యవసర ప్రాతిపదికన పరిశీలించి, వీలైనంత త్వరగా ధృవపత్రాలను మంజూరు చేసి అందించవలసిందిగా వినమ్రంగా కోరుతున్నాము.ఈ విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించి,సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి,గడువు లోపు ప్రజలకు అవసరమైన ధృవపత్రాలు అందేలా సహకరించగలరని ఆశిస్తున్నాము.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు మహమ్మద్ వాహెద్, ముక్తి ఆలమీరు,అబ్దుల్ హమీద్ సహాబ్ ,మహమ్మద్ ఫజల్, మహమ్మద్ హుస్మాన్, షేక్ కలీం,మహమ్మద్ సిద్దిక్, మహమ్మద్ రియాజ్, షేక్ చోటమియా, మహమ్మద్ షేరు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన
# శ్రీపాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:మండల కేంద్రంలోని శ్రీపాంబండ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసంను పురస్కరించుకొని మంగళవారం పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుండి భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి, రెడ్డి జాక్ ఉత్తర తెలంగాణ అధ్యక్షులు పెండ్యాల రామిరెడ్డి, జిల్లా అధ్యక్షులు జున్నుతుల రాజిరెడ్డి, రెడ్డి ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు పోటు మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు రావుల కిరణ్ కుమార్ రెడ్డిలు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు కండువాలు వేసి ఘనంగా సత్కరించారు.పెద్ద ఎత్తున హాజరైన భక్తులతో ఆలయం కిటకిటలాడింది.ఎంతో వేగవంతంగా జరుగుతున్న ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై వారు సంతోషం వ్యక్తం చేశారు.స్వయంభుగా వెలిసిన శ్రీ పంబండ పంచముఖ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండేలా స్వామివారికీ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు.ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని వారు భక్తులను కోరారు.

# అనుమతులు లేని ఆసుపత్రి సీజ్

*** నర్సాపూర్‌లో వైద్యశాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు**




నర్సాపూర్, ప్రజాస్ఫూర్తి : నర్సాపూర్‌లో వైద్యశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నర్సాపూర్-మెదక్ ప్రధాన రహదారిలోని న్యూ అమ్మ చిన్నపిల్లల, జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. గణేశ్వర్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీ చేశారు. ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన రిజిస్ట్రేషన్, అనుమతులు లేకుండానే ఆసుపత్రిని నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.తనిఖీల సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ, ఐపీ రిజిస్టర్లతో పాటు చికిత్స పొందుతున్న రోగుల వివరాలను అధికారులు పరిశీలించారు. ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై డాక్టర్ ఎల్. కిరణ్‌కుమార్‌ను అధికారులు విచారించారు. అనంతరం ఆయనకు నోటీసులు జారీ చేశారు. నిబంధనలకు అనుగుణంగా అనుమతులు లేకపోవడంతో ఆసుపత్రిని వెంటనే మూసివేసి సీజ్ చేశారు. జారీ చేసిన నోటీసులకు నిర్ణీత గడువులోగా సమాధానం ఇవ్వాలని అధికారులు ఆదేశించారు.

*** రెడ్డిపల్లి పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ**

ఇదిలా ఉండగా సెప్టెంబర్ 1న మధ్యాహ్నం రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ డా. గణేశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టిక, ఓపీ రిజిస్టర్, ఫార్మసీ గది, ఐఎల్ఆర్, వ్యాక్సిన్ల నిల్వలను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన నెలవారీ ఆశా సమావేశంలో పాల్గొని మాతా శిశు సంరక్షణ కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఎన్‌సీడీ కార్యక్రమానికి సంబంధించిన ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రికార్డులు, రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు.ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మలేరియా, డెంగీ, టైఫాయిడ్, వైరల్ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. అనుమానిత కేసులను వెంటనే గుర్తించి అవసరమైన ల్యాబొరేటరీ పరీక్షలు నిర్వహించడంతో పాటు, బాధితులకు సకాలంలో చికిత్స అందించాలని ఆదేశించారు.ఈ తనిఖీల్లో మెడికల్ ఆఫీసర్ డా. రఘువరన్, డెమో అన్వర్, సీహెచ్ఓ, హెల్త్ సూపర్‌వైజర్‌తో పాటు పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై ఐక్యంగా పోరాడుదాం

*** సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె యాకూబ్.**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి లో కడప నాగమణి అధ్యక్షతన ఆశ వర్కర్ల జనరల్ బాడీ గరిడేపల్లిలో జరిగినది ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రమాదం ముంచుకొచ్చిందని అన్నారు కార్మికుల హక్కులు ప్రయోజనాలు పక్కన పెట్టి పాలకులు పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం ఈ విధానాలను దుందుడుకుగా అమలు చేస్తున్నదని అన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఫిక్స్ టర్మ్ తదితరుల పేర్లతో పనిచేస్తున్న కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సూపర్వైజర్లు ఆఫీసర్లు అన్న బేధాలు లేకుండా పక్కనపెట్టి ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కలిసి నడవాలని పిలుపునిచ్చారు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల అవసరమే లేదని మోడీ ప్రభుత్వం చెప్తున్న ఈ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు నామమాత్రంగా ఒకటి రెండు ఉంటే చాలు మిగిలినవన్నీ ప్రైవేటుపరం చేయటం లేదా అమ్మి వేయడం మూసివేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలన్నీ తేడా లేకుండా అన్ని చుట్టుముట్టేసి ప్రవేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నానని యాకూబ్ అన్నారు. మరోపక్క విద్యుత్ సవరణ బిల్లు చట్టమైతే పెనుముప్పు రానున్నదని రైతులకు పేదలకు ఉచిత విద్యుత్తు ప్రమాదంలో పడుతుందని సాధారణ ప్రజలకు కరెంట్ బిల్లులు బాగా పెరుగుతాయి ఇందుకు అనుగుణంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మూడవ డిస్కాం ప్రారంభించాలని ప్రయత్నం నిర్ణయించిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఉమా ,పోలేపల్లి బువ్వమ్మ సుధా ఏ ధనలక్ష్మి సుజాత శ్రీలక్ష్మి రమణ జయమ్మ కడప నాగమణి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసు, విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ పట్టణంలోని పిల్లి కొట్టాల్లో 12 వార్డులో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ నోటీసుల విచారణ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ నోటీసు , విచారణ ప్రక్రియ లో భాగంగా ఆధారాలు పూర్తి స్థాయిలో తీసుకొని యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.పిల్లికొట్టిల్ లో 124 నోటీసులకు 91 నోటీస్ లకు విచారణ పూర్తి చేసినట్లు వివరించారు. ఏలాంటి తప్పు ఒప్పులకు తావు లేకుండా పారదర్శకంగా ఎస్ ఐ ఆర్ నోటీసుల విచారణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ భూములపై పక్కా డేటా సిద్ధం చేయాలి: కలెక్టర్



భూపాలపల్లి, ప్రజా స్ఫూర్తి : సెక్షన్ 22ఏ పరిధిలోని భూములపై మండల, గ్రామాల వారీగా వాస్తవ, ఖచ్చితమైన డేటాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో భూ రీసర్వే, భూ భారతి, సాదా బైనామాలు, రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంపై రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలను గ్రామాల వారీగా సేకరించి, డిసెంబరు 2025 నాటి 22ఏ భూముల వివరాలను 2016, 2021లోని డేటాతో పోల్చాలని సూచించారు. విస్తీర్ణంలో తేడాలుంటే కారణాలను గుర్తించి సవరణలు చేపట్టాలన్నారు. తహసీల్దార్ కార్యాలయాల్లోని పాత రికార్డులను ప్రస్తుత వివరాలతో సరిపోల్చి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి వారం పురోగతిపై సమీక్ష నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవల్లో ఆశాల పాత్ర కీలకం

*** డిఎంహెచ్ఓ వెంకటరమణ**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి :ఆరోగ్య సేవల్లో ఆశాల పాత్ర కీలకమని డిఎంహెచ్ఓ వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నరేష్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఆశకార్యకర్త ల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తల పాత్ర కీలకమని అన్నారు.ప్రతి ఆశా కార్యకర్త తమ పరిధిలోని కుటుంబాలను క్రమం తప్పకుండా సందర్శించి, గర్భిణీలు,బాలింతలు,చిన్నారు లు,వృద్ధులు,దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వ ఆరోగ్య సేవల పరిధిలోకి తీసుకురావాలని,గ్రామస్థాయి లో ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి అవసర మైన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు తమ కార్యకలాపాలు,రిజిస్టర్లు, రికార్డులు,నివేదికలను ఎప్పటి కప్పుడు నవీకరించాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆరోగ్య పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గరిడేపల్లి మండలాన్ని ఆరోగ్య సేవల అమలులో ముందంజలో నిలపాలని డీఎంహెచ్ఓ కోరారు. సమావేశంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నరేష్,ఆశా డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ మొబిలైజర్ ఉపేందర్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్‌రాజు,హెల్త్ సూపర్‌వైజర్ రంగమ్మ,ఎంఎల్ హెచ్‌పీలు,హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో సాహసం.. ట్రాక్టర్ ట్రాలీపై విద్యుత్ లైన్ మరమ్మతులు

*** సమయస్ఫూర్తితో స్పందించిన లైన్‌మెన్ రమేష్..**

చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:విద్యుత్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాన్ని తొలగించేందుకు విద్యుత్ శాఖ లైన్‌మెన్ రమేష్ సాహసోపేతంగా వ్యవహరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఆయన చూపిన సమయస్ఫూర్తి, విధి నిర్వహణ పట్ల నిబద్ధతకు గ్రామస్థుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి.చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలోని 6వ వార్డులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో చెట్టు కొమ్మల మధ్య నుంచి వెళ్తున్న విద్యుత్ వైర్లు ఒకదానికొకటి తగలడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న లైన్‌మెన్ రమేష్ వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయాల్సి ఉండగా, ఆ సమయంలో అవసరమైన నిచ్చెన అందుబాటులో లేకపోవడంతో సమస్యను పరిష్కరించడం సవాలుగా మారింది. అయినప్పటికీ ఆలస్యం చేయకుండా స్థానికంగా ఉన్న ట్రాక్టర్ ట్రాలీని ఉపయోగించి ఎత్తులోకి చేరుకుని విద్యుత్ లైన్‌ను సరిచేశారు. అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంతో స్థానిక ప్రజలకు ఊరట లభించింది. ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని వెంటనే స్పందించిన రమేష్‌ను ఉప సర్పంచ్ బిల్లా సంతోష్ రెడ్డి, వార్డు సభ్యులు చెంచల నాగరాజు, గడిపే శ్రీకాంత్ తదితరులు అభినందించారు.విధి నిర్వహణలో సమయస్ఫూర్తి, బాధ్యత, అంకితభావం ప్రదర్శించిన లైన్‌మెన్ రమేష్ సేవలను గ్రామస్థులు ప్రశంసించారు.

# విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండాలి

* పది పరీక్షలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలి
* జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



ప్రజా స్ఫూర్తి, భైంసా: పుస్తక పరిజ్ఞానంతో పాటు ఆచరణాత్మక విద్యను అందించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం తానూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వసతిగృహం, పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య నిర్వహణపై ఆరా తీశారు. పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన సిలబస్, మిగిలిన పాఠ్యాంశాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోగా సిలబస్ పూర్తి చేసి, పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన అల్పాహారం, భోజనం అందించాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే గుర్తించి పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. పదో తరగతి విద్యార్థినులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. పాఠశాలలో అందుతున్న వసతులు, భోజనం నాణ్యత, చదువులో ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోర్డు మీద గణిత లెక్కలు రాయించి విద్యార్థినుల సామర్థ్యాన్ని పరిశీలించారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థినులను అభినందించి పెన్నులను బహుమతిగా అందించారు. అంతకుముందు తానూరు మండలం మొగిలి గ్రామంలోని విఠలేశ్వర ఆలయ ప్రాంగణంలో పీపీఎల్ (పెరల్స్ ఆగ్రోటెక్ కార్పొరేషన్ లిమిటెడ్) భూ బాధిత రైతులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ భూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. బాధిత రైతుల నుంచి పూర్తి వివరాలను సేకరించి, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, జీపీవోల ద్వారా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే సంబంధిత భూములకు సమగ్ర సర్వే నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యలు ఉన్న గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి బాధితుల నుంచి వివరాలు తెలుసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని కలెక్టర్ చెప్పారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. మొగిలి గ్రామంలో రోడ్ల మరమ్మతులకు సంబంధించి గ్రామస్థులు అందించిన వినతిని కలెక్టర్ స్వీకరించారు. సమస్యను పరిశీలించి త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం విఠలేశ్వర ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ మహేందర్‌నాథ్, ఎంపీడీవో శ్రీధర్, ఏఎంసీ ఛైర్మన్ షిండే ఆనంద్‌రావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, సర్పంచ్ ఉష, ఉపసర్పంచ్ నితిన్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించేది లేదు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న బహిరంగ సభ అనంతరం హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో నిర్వహించినట్లు వెల్లడైన "శుద్ధీకరణ" హవన్ వివాదంపై ఉత్తరాఖండ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మహేంద్ర భట్ వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఆగస్టు 8న హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభలో పాల్గొన్నారు. అనంతరం ఆగస్టు 10న అదే ప్రదేశంలో బీజేపీ అనుబంధ ఒక మతానికి చెందిన సంస్థ ఆధ్వర్యంలో "శుద్ధీకరణ" పేరుతో హవన్ నిర్వహించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఉత్తరాఖండ్ బీజేపీ అధ్యక్షుడు మహేంద్ర భట్ శుద్ధీకరణ కార్యక్రమాన్ని సమర్థిస్తూ చేసిన వ్యాఖ్యలు మరింత రాజకీయ దుమారం రేపాయి. రామ్‌లీలా మైదానం కొన్ని నినాదాలతో "కలుషితమైందని", అందుకే శుద్ధీకరణ నిర్వహించారని ఆయన పేర్కొన్నట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. మహేంద్ర భట్‌పై వచ్చిన ఆరోపణలు, ఆయన చేసిన వ్యాఖ్యలు, హల్ద్వానీ ఘటనకు సంబంధించిన పూర్తి అంశాలపై సమగ్ర విచారణ జరిపి, ఎస్సీ-ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం కింద వర్తించే నిబంధనలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు గాడిపల్లి వెంకన్న, బల్లెం చంటి, పడిశాల వెంకన్న, పడిశాల జాన్, పొలిపాక అమరేందర్, షాకుల అజయ్, మంద పవన్, శ్రీనివాస్, ధనాబోయిన బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయాలపై దాడులు అమానుషం: నిషీధర్‌రెడ్డి



భూపాలపల్లి, ప్రజా స్ఫూర్తి : నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిని నిరసిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిషీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భూపాలపల్లిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, రైతులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాడుతుంటే కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యాలయాలు, నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడటం అమానుషమన్నారు. దాడులతో బీజేపీని భయపెట్టలేరని, ప్రజల కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీజేపీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు వెన్నంపల్లి పాపన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాదరావు, ఎరుకల గణపతి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్, తాడికొండ రవికిరణ్, పెండ్యాల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఉడత నాగరాజు, అర్బన్ అధ్యక్షుడు గీస సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకలకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ఆహ్వానం..



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి: జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని యూసుఫ్‌గూడ డివిజన్ వెంకటగిరి చౌరస్తాలో ఈనెల 4న శుక్రవారం రాత్రి నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించినట్లు యూసుఫ్‌గూడ మాజీకార్పొరేటర్లు గుర్రం మురళి గౌడ్, గుర్రం సంజయ్ గౌడ్ లు తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రిని, మంత్రిని కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశాసినట్లు వారు తెలిపారు. ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌లతో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు గుర్రం మురళి గౌడ్, సంజయ్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వెంకటగిరి చౌరస్తాలో శ్రీకృష్ణాష్టమి పండుగను, సాంప్రదాయ ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో జరిగిన వేడుకలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి తదితరులు హాజరైన విషయాన్ని వారు గుర్తుచేశారు. ఈ ఏడాది రజతోత్సవ సంబరాల దిశగా వేడుకలను గతంలో కంటే మరింత అట్టహాసంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు వివరించారు. ఈ ఉట్టి ఉత్సవానికి నియోజకవర్గ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

## రెండున్నర సంవత్సరాలలో ఘణనీయమైన అభివృద్ధి సాధించాం

* ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

ప్రజాస్ఫూర్తి: భైంసా: రెండున్నర సంవత్సరాల్లో నియోజకవర్గంలో ఘణనీయమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు మంగళవారం నర్సాపూర్ జీ మండలంలోని గొల్లమాడ గ్రామంలో 25 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న బీరప్ప ఆలయానికి భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో పెద్ద చెరువు మరమ్మత్తులకు 24 లక్షల రూపాయల నిధులు, గోదాం నిర్మాణానికి 30 లక్షలు, సీసీ రోడ్లు మహిళా సమైక్య భావనల నిర్మాణానికి నిధులు ఇవ్వడం జరిగిందన్నారు.

## 42 ఏళ్ల సేవకు ఘన వీడ్కోలు



భూపాలపల్లి, ప్రజా స్ఫూర్తి : ఉద్యోగ బాధ్యతలను నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తించినప్పుడే సహచరులు, అధికారులు, ప్రజల మన్ననలు పొందగలరని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఐడీఓసీలో పదవీ విరమణ పొందిన డీఈఓ రాజేందర్‌కు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 42 ఏళ్లపాటు విద్యాశాఖలో వివిధ హోదాల్లో పనిచేసి పదవులకు వన్నె తెచ్చారని కొనియాడారు. ముఖ్యంగా పదో తరగతి ఫలితాల మెరుగుదల, ఉపాధ్యాయుల పోస్టింగులు, బదిలీల ప్రక్రియలను సమర్థంగా నిర్వహించారని ప్రశంసించారు. క్లిష్ట సమస్యలను ప్రశాంతంగా పరిష్కరించడం ఆయన ప్రత్యేకత అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. రాజేందర్ మాట్లాడుతూ తన సేవాకాలంలో కలెక్టర్ రాహుల్‌శర్మతో పాటు అధికారులు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ లలిత, వివిధ శాఖల అధికారులు, ఎంఈఓలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన



బోడుప్పల్, ప్రజాస్ఫూర్తి : కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ సెప్టెంబర్ 1 నుంచి 8వ తేదీ వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ మేయర్ మంద సంజీవరెడ్డి తెలిపారు. బోడుప్పల్‌లో మంద సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ ఆధ్వర్యంలో పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 2న ఉదయం 9 గంటలకు అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు 420 హామీల ప్లకార్డులతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, రామచంద్రారెడ్డి, బందారం శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిదండలో ఘనంగా క్రీడా పోటీలు ప్రారంభం



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : మండలంలోని వెలిదండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా ఎంపికలు, పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి చత్రునాయక్ మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన అండర్ 14, అండర్ 17 విద్యార్థులకు తేడా పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులlo నైపుణ్యం గల క్రీడాకారులను గుర్తించి ఉన్నత స్థాయి పోటీలకు ఎంపిక చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కబడ్డీ, ఖోఖో పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ చేన్నగాని సాంబయ్య, మలిదశ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు క్రీడా పోటీలను ప్రారంభించగా, మండల విద్యాధికారి చత్రు నాయక్ జ్యోతి ప్రజ్వలన చేశారు. క్రీడా పోటీల్లో ఎంపికల్లో ప్రతిభను చూపిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందించేందుకు పలువురు దాతలు ముందుకు వచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కనకయ్య, చంద్రయ్య, పి ఈ టి బాబు, రామారావు, రాజ్యం, చిన్నగాని రామయ్య, వార్డు సభ్యులు ములకలపల్లి నాగరాజు, కామల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త యాకూబ్ ను పరామర్శించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం : లక్ష్మీదేవిపల్లి మండలం, హమాలీ కాలనీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త షేక్ యాకూబ్ ఇటీవల యాక్సిడెంట్ కు గురై కాలికి తీవ్ర గాయం అవ్వడంతో ఖమ్మం హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ కార్పొరేటర్ దంతెబోయిన నరేష్, ఉప సర్పంచ్ _ఉబ్బన రాజు, గ్రామ పెద్దలు కడియాల సత్యనారాయణ, కోంపెల్లి వీరన్న, దయ్యాల సమ్మన్న రావు మధు _, ఓబీసీ జిల్లా సెక్రటరీ _బొబ్బాల వెంకట్ యాదవ్, బొల్లం ఉదయ్ కుమార్ యాదవ్ ,, యువజన కాంగ్రెస్ నాయకులువంశీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్పీఎస్ జాతీయ సదస్సును విజయవంతం చేయాలి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: ఈనెల 9వ తేదీన వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఎం.ఆర్.పి.ఎస్, ఎం ఎస్ పి మండలాల జాతీయ సదస్సును విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో మంగళవారం గరిడేపల్లి, హుజూర్నగర్, నేరేడుచర్ల, పాలకీడు మండలాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం, ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగిందన్నారు. సాధించిన వర్గీకరణ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలంటే విద్య, రాజకీయం, ఆర్థికపరంగా జాతిని మేల్కొల్పి ఐక్యత చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిలో భాగంగానే ఈనెల తొమ్మిదవ తేదీన వరంగల్లో మండలాల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ వర్గీకరణ ప్రదాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నట్లు తెలిపారు. అన్ని మండలాల ఎంఆర్పీఎస్, ఎం ఎస్ పి మండలాల అధ్యక్షులు, అధికార ప్రతినిధులు, మండల కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా సీనియర్ నాయకులు ఏపూరి రాజు, ఎం ఎస్ పి జిల్లా మాజీ కార్యదర్శి ఎడవెల్లి చంద్రయ్య, గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి, నేరేడుచర్ల మండలం అధ్యక్షులు ఎడవెల్లి అరుణ్, హుజూర్నగర్ మండల అధ్యక్షులు మేరీగా మట్టపల్లి, ఎంఎస్పి నేరేడుచర్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీను, హుజూర్నగర్ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు గుండె పంగు బాబు, జిల్లా సీనియర్ నాయకులు ఎడవెల్లి బాటసారి, హుజూర్నగర్ ప్రధాన కార్యదర్శి పూలే శ్యామ్, చిల్ల అశోక్, మండల అధికార ప్రతినిధి విజయకుమార్, ఉపాధ్యక్షులు దూరే వినోద్, ప్రచార కార్యదర్శి ఆలంపల్లి శేఖర్, ఎమ్మెస్ పి మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి పవన్, గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్, జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నగర కంటి రవి, ప్రచార కార్యదర్శి మంద శేఖర్, పిట్ట సత్యం, బచ్చలకూరి నాగార్జున, పిట్ట నాగరాజు, దేవరకొండ కర్ణాకర్, పాల్వాయి మధు, శ్రీకాంత్, బోయజ్, సాయి శ్రీను, పున్నయ్య, మహేష్, రవి, సతీష్, మధు, కనకయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## జోనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్, ఫ్రీజర్ ల అందజేత

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జోనా ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్ దంపతుల కుమారుడు గండూరి జోనా 6వ వర్ధంతి సందర్భంగా అంబులెన్స్ రెండు ఫ్రీజర్ బాక్స్ లు అక్షర ఫౌండేషన్ వాళ్లకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జోనా వర్ధంతిని పురస్కరించుకుని పేదల కోసం రూ.26 లక్షల వ్యయంతో ఉచిత అంబులెన్స్‌ను, రూ.1.80 లక్షల వ్యయంతో రెండు ఫ్రీజర్ బాక్సులను అందించడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమన్నారు.

## శిరీష హంతకులను కఠినంగా శిక్షించాలి

* బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతి శిరీషపై అత్యాచారం చేసి హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ బానోత్ వీరు నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రాత్రి కొత్తగూడెం పట్టణంలో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు నాయక్ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన శిరీష నర్సింగ్ విద్యాభ్యాసం చేసి కుటుంబ పోషణ కోసం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా విధులు నిర్వర్తిస్తుందన్నారు. శిరీషను ఓ వ్యక్తి హత్యచేసి, అత్యాచారం చేయడం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. గిరిజన యువతులకు రక్షణ కరువైందని అన్నారు. తక్షణమే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి హంతకుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్య మోహన్. ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాజా. లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ వీరభద్రం. రత్న రవీంద్రబాబు. జేఏసీ జిల్లా నాయకులు. బానోత్ రమేష్ లావుడియా సత్యనారాయణ. సేవాలాల్ సేన రాష్ట్ర మీడియా ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, మహిళా జిల్లా జేసి నాయకులు. భట్టు మంజుల. మాలోత్ గంసి. బుక్య హిరణ్య .బంజారా జర్నలిస్టులు. మాలోత్ అశోక్ బానోత్ రాందాస్ రామారావు కోటి . భరత్ హనుమంత




మురళీకృష్ణ రమేష్ మురళి రమేష్. భూపతి శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు



# ఆల్కహాల్‌పై కంట్రోల్ తప్పుతున్నారా?.!

మద్యం విపరీతంగా తాగడం వల్ల చాలా అనారోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అది మెదడును తీవ్రంగా ప్రభావితం చేస్తుందంటున్నారు. ఆల్కహాల్ వల్ల మెదడులోని ఐదు ముఖ్యమైన ప్రాంతాలు ప్రభావితమవుతున్నాయి. అవేంటో తెలుసుకుందాం.





## న్యూరో ట్రాన్స్ మీటర్ యాక్టివిటీ

న్యూరోట్రాన్స్‌మీటర్లు మెదడులోని నరాల సందేశాల మార్పిడిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఆల్కహాల్ ఈ న్యూరోట్రాన్స్‌మీటర్ల పనితీరును మారుస్తుంది. ఇది ఆలోచనా శక్తిని తగ్గిస్తుంది.

## మెదడు నిర్మాణం

అతిగా మద్యం తాగడం వల్ల మెదడు నిర్మాణంలో మార్పులు వస్తాయి. ఇది మెదడు కణజాల పరిమాణాన్ని తగ్గిస్తుంది. ద్రవంతో నిండిన మెదడు జఠరికల పరిమాణాన్ని పెంచుతుంది. ఫలితంగా వ్యక్తి ఆలోచనా సామర్థ్యం బలహీనపడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది.

## న్యూరోకెమికల్ అసమతుల్యత

ఆల్కహాల్ ఎక్కువ తీసుకోవడం వల్ల న్యూరోట్రాన్స్‌మీటర్ల సున్నితమైన సమతుల్యత దెబ్బతింటుంది. ఈ అసమతుల్యత డిప్రెషన్, ఆందోళన వంటి మానసిక వ్యాధులకు దారితీస్తుంది. అలాగే ఇది స్వీయ నియంత్రణను తగ్గిస్తుంది.

## మెసోలింబిక్ మార్గం

ఆల్కహాల్ డోపమైన్ స్థాయిలను పెంచడం ద్వారా మెదడు మెసోలింబిక్ వ్యవస్థను సక్రియం చేస్తుంది. ఇది ఆనందం ఉద్దీపన అనుభూతిని కలిగిస్తుంది. కాలక్రమేణా ఈ రివార్డ్ మార్గాలు పదేపదే మద్యం తాగడంతో సున్నితంగా మారతాయి.

## మెదడు పనితీరు

ఆల్కహాల్ సమస్య పరిష్కారానికి తీసుకునే చర్యలను ప్రభావితం చేస్తుంది. ఇది సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. రిస్క్ తీసుకునే ప్రవర్తనను పెంచుతుంది.

# పిల్లలు హైట్ పెరగాలంటే..

ప్రస్తుత జనరేషన్‌లో తల్లిదండ్రులు తమ పిల్లల గురించి చాలా శ్రద్ధ తీసుకోవాలి. వారు పుట్టినప్పటి నుంచి పెరిగేదాకా జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి. కొంతమంది పిల్లలు వయసుకు తగ్గట్లుగా హైట్ పెరగరు. దీనికి అనేక కారణాలు ఉంటాయి. ముందుగా పిల్లలకి సరైన పోషకాహారం లభిస్తుందో లేదో గమనించాలి. పోషక విలువలు అందించకపోతే బిడ్డ ఎదుగుదల ఆగిపోతుంది. ఈ రోజుల్లో పిల్లలు ఫాస్ట్, జంక్ ఫుడ్స్ తినడానికి ఇష్టపడుతున్నారు. కానీ ఇవి ఆరోగ్యానికి మంచిది కాదు. పిల్లలు హైట్ పెరగడానికి కొన్ని ఆహారాలు అందించాలి.








## పాలు

పాలలో అన్ని రకాల పోషకాలు ఉంటాయి. పాలు సంపూర్ణ ఆహారం అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇందులో ఉండే క్యాల్షియం, ప్రొటీన్ పిల్లల ఎముకలు, కండరాల అభివృద్ధికి తోడ్పడతాయి. పిల్లలకు ఉదయం సాయంత్రం పాలు తాగేలా చూసుకోవాలి.

## గ్రీన్ లీఫీ వెజిటబుల్స్

కొంతమంది పిల్లలు ఆకు కూరలు తినడానికి ఇష్టపడరు. బదులుగా ఆయిల్, జంక్ ఫుడ్‌ను ఇష్టపడతారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆకుపచ్చ కూరగాయలను తినిపించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇందులో ఐరన్, మెగ్నీషియం, ఫైబర్, ఫోలేట్, పొటాషియం, కాల్షియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె ఉంటాయి. ఇవి పిల్లల ఎత్తును పెంచడంలో సాయపడుతాయి.

## పండ్లు

అన్ని వయసుల వారు పండ్లు తినమని సలహా ఇస్తారు. ఎందుకంటే ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ రోజు నుంచే పిల్లలకు పండ్లు తినిపించడం అలవాటు చేయండి.

## గుడ్లు

గుడ్లలో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. పిల్లలకు అల్పాహారంలో ఉడికించిన గుడ్లను తప్పక తినిపించాలి. ఇందులో ప్రొటీన్‌తోపాటు, పిండి పదార్థాలు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరం పెరుగుదలపై పాజిటివ్ ప్రభావాన్ని చూపుతుంది.

# లివర్ డ్యామేజ్ లక్షణాలు ఇవే..

లివర్ శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవం. బాడీలో జరిగే అన్ని పనుల్లో దీని సహకారం ఉంటుంది. ఇది శరీరంలోని మలినాలను బయటికి పంపిస్తుంది. అయితే కొన్ని కారణాల వల్ల లివర్ డ్యామేజ్ అవుతుంది. కానీ డ్యామేజ్ లక్షణాలు తొందరగా బయటపడవు. ఆలస్యంగా తెలియడం వల్ల అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. ఆల్కహాల్ తాగేవారిలో లివర్ వ్యాధులు ఎక్కువగా వస్తాయనడంలో సందేహం లేదు. కానీ వైరల్ ఇన్ఫెక్షన్, ఊబకాయం, జన్యు కారణాల వల్ల కూడా లివర్ సమస్యలు ఏర్పడుతాయి. ఇలాంటి సందర్భంలో వాటిని ముందుగా గుర్తించడం అవసరం. అలాంటి వాటి గురించి ఈ రోజు తెలుసుకుందాం.



## మలం రంగులో మార్పు

మలం మట్టి రంగులో మారితే లివర్ పనిచేయడం లేదని అర్థం. సిర్రోసిస్ వంటి వ్యాధులలో లివర్ వాపునకు గురవుతుంది. ఇది పొట్ట విస్తరణగా కారణమవుతుంది. పాదాలు, చీలమండల వాపు కూడా సంభవిస్తుంది. లివర్ వ్యాధి ఉన్న రోగులకు చర్మం కింద పిత్త లవణాలు పేరుకుపోవడం వల్ల నిరంతర దురద ఉంటుంది. ఈ దురద ఎక్కడైనా రావచ్చు కానీ అరచేతులు, అరికాళ్లలో ఎక్కువగా వస్తుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించి లివర్ టెస్ట్ చేయించుకోవాలి.

## అలసట, బలహీనత

నిరంతర అలసట, బలహీనత కాలేయ వ్యాధికి ప్రారంభ సంకేతాలు. ఇలాంటి సందర్భంలో వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. పొట్ట పైభాగంలో నొప్పి లివర్ వాపునకు సంకేతం. ఈ నొప్పి తేలికపాటి నుంచి తీవ్రంగా మారుతుంది. కొవ్వు పదార్థాలు తిన్న తర్వాత మరింత పెరుగుతుంది. లివర్ సమస్యల వల్ల మూత్రం రంగు మారుతుంది. ఈ స్థితిలో మూత్రం రంగు టీ రంగు లేదా గోధుమ రంగులోకి మారుతుంది.



# ఓటీటీలోకి విశ్వనాథ్ అండ్ సన్స్



సూర్య, మమితా బైజు హీరోహీరోయిన్లుగా నటించన విశ్వనాథ్ అండ్ సన్స్ ఓటీటీ డేట్ ఫిక్సయింది. థియేటర్లలో రిలీజైన నెల రోజుల తర్వాత సెప్టెంబర్ 14 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతుంది. తమిళంతో పాటు తెలుగు భాషలోనూ విడుదలవుతోంది. ఓ జంట ప్రేమకథకు ఏజ్ గ్యాప్ ఎలా అడ్డంకిగా మారిందనే కాన్సెప్ట్‌కు ఫ్యామిలీ ఎమోషన్స్, సరోగసీ అంశాలను జోడించి దర్శకుడు వెంకీ అట్లూరి ఈ సినిమాను తెరకెక్కించారు. సూర్య, మమితా బైజు యాక్టింగ్, కథ, కామెడీ ఆడియెన్స్‌ను మెప్పించాయి. సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మించగా జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందించారు.

# మైసా రిలీజ్ డేట్ వచ్చేసింది

రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోన్న లేడీ ఓరియెంటెడ్ మూవీ మైసా రిలీజ్ డేట్ ఖరారైంది. నవంబర్ 27న ఈ మూవీ థియేటర్లలోకి రాబోతుంది. రిలీజ్ డేట్‌ను రివీల్ చేస్తూ మేకర్స్ మంగళవారం ఓ కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో చేతిలో ఈటె పట్టుకొని యోధురాలిగా రష్మిక కనిపిస్తోంది. ఓ చేతికి కడియాలు, మరో చేతికి బేడీలు ఉండటం ఆసక్తిని పంచుతోంది. రష్మిక వెనుక కొడవళ్లు పట్టుకొని చాలా మంది మహిళలు ఉన్నారు. భయం లేని మర్గాన్ని ఆమె ఎంచుకుంది. చెక్కుచెదరని ఆత్మ విశ్వాసం మైసా సొంతం అంటూ రిలీజ్ డేట్‌కు ఓ క్యాప్షన్‌ను మేకర్స్ జోడించారు. ఈ మూవీకి రవీంద్ర పుల్లే దర్శకత్వం వహిస్తుండగా జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు.




## టాక్సిక్‌కు రేటింగ్.. నెటిజన్ల ట్రోల్స్



యశ్ టాక్సిక్ మూవీకి మహేష్‌బాబు తనయుడు గౌతమ్ ఘట్టమనేని 0.5 రేటింగ్ ఇవ్వడంపై కన్నడ ఫ్యాన్స్ ఫైర్ అవుతోన్నారు. సినిమా నచ్చకపోతే సైలెంట్‌గా ఉండాలని, ఇలా నెగెటివ్ ప్రచారం చేయద్దని అంటున్నారు. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా యశ్ ఈ స్థాయికి చేరుకున్నాడని, మహేష్‌బాబులా వారసత్వంతో సినిమాల్లోకి అడుగు పెట్టలేదంటూ కామెంట్లు పెడుతోన్నారు. మరోవైపు టాలీవుడ్ ఫ్యాన్స్ గౌతమ్‌కు సపోర్ట్‌గా నిలుస్తున్నారు. మహేష్‌బాబు సినిమాలూ నచ్చకపోతే గౌతమ్ తక్కువే రేటింగ్ ఇచ్చాడని అంటున్నారు. కాగా గౌతమ్‌కు చెందిన సినిమా రేటింగ్ ప్లాట్‌ఫామ్ లెటర్‌బాక్స్ ప్రొఫైల్ ఫొటో సోషల్ మీడియాలో ప్రస్తుతం చక్కర్లు కొడుతోంది. ఇందులో వివిధ భాషల్లో తాను చూసిన సినిమాలకు గౌతమ్ రేటింగ్ ఇచ్చాడు.

## యూనియన్‌ను చీలిస్తే ఊరుకోం



తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ (TFTDDA)లో నెలకొన్న అంతర్గత విభేదాలపై అధ్యక్షురాలు సుమలత స్పందించారు. రఘు మాస్టర్ ఆధ్వర్యంలో కొత్త కార్యవర్గాన్ని కొందరు డ్యాన్సర్లు ప్రకటించారు. దానికి చట్టబద్ధత లేదు. మా అసోసియేషన్‌తో ఎలాంటి సంబంధం లేదు. మా కార్యవర్గానికి ఎలాంటి లీగల్ నోటీసు రాలేదు. అయినా మా కార్యవర్గాన్ని నాన్ ఆఫీషియల్ అని ఎలా ప్రకటిస్తారు? అసోసియేషన్‌లో గతంలో జరిగినట్లు చెబుతున్న 36 లక్షల రూపాయల అవినీతికి సంబంధించిన నివేదికను ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదు. మేం నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నాం. మాకు ఫెడరేషన్, ఫిల్మ్ ఛాంబర్ మద్దతుగా ఉండాలి. ఈ సమస్యను మెగాస్టార్ చిరంజీవి, సురేష్ బాబు, దిల్ రాజు వంటి సినీ పెద్దలు పరిష్కరించాలి. యూనియన్ కార్యకలాపాలను అడ్డుకోవాలని చూస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తాం అని సుమలత హెచ్చరించారు.

## ఆర్ట్ డైరెక్టర్ కొడుకు అరెస్ట్

హిట్ అండ్ రన్ కేసులో టాలీవుడ్ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి కుమారుడు అరెస్ట్ అయ్యాడు. కారుతో ఓ వ్యక్తిని ఢీ కొట్టడమే కాకుండా ఆపకుండా వెళ్లిపోయిన ఆనంద్ సాయి కుమారుడు సందీప్‌పై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ ప్రమాదంలో గాయపడిన నందులాల్‌ను జైషా ఖాద్రీ అనే స్టూడెంట్ హాస్పిటల్‌కు తీసుకెళుతుండగా.. వారిద్దరిని సందీప్ తన మహీంద్ర ఈవీ కారుతో బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో నందులాల్ అక్కడికక్కడే మరణించగా యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం తర్వాత కారు ఆపకుండా సందీప్ వెళ్లిపోయినట్లు సమాచారం. సీసీ ఫుటేజీ ఆధారంగా గుర్తించిన రాయదుర్గం పోలీసులు సందీప్‌ను అరెస్ట్ చేశారు.







## హారర్ కామెడీ మూవీతో జేజమ్మ రీఎంట్రీ

దాదాపు రెండేళ్ల తర్వాత అనుష్క తెలుగులో ఓ సినిమా చేయబోతోంది. ఓ హారర్ కామెడీ మూవీతో టాలీవుడ్‌లోకి కమ్‌బ్యాక్ ఇవ్వబోతున్నట్లు సమాచారం. అనుష్క రీఎంట్రీ సినిమాకు జాతిరత్నాలు ఫేమ్ కేవీ అనుదీప్ దర్శకత్వం వహించబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. హారర్, కామెడీ రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ అనుదీప్ రాసిన కథ నచ్చడంతో జేజమ్మ ఈ సినిమాకు ఒకే చెప్పినట్లు సమాచారం. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌజ్ ఈ సినిమాను నిర్మించబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం కథనార్ పేరుతో మలయాళంలో అనుష్క ఓ సినిమా చేస్తోంది. హారర్ ఫాంటసీ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ మూవీతోనే మాలీవుడ్‌లోకి తొలి అడుగు వేయబోతుంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.